www.akshratimes.com
తెలుగు దినపత్రిక
# అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
RNI.NO : APTEL/2022/90211
సంపుటి : 04 సంచిక : 59 పేజీలు : 08, వెల రూ. 1 రూ/ www.akshratimes.com ఆదివారం 14 - 06 - 2026
Published by ANANTAPURAM : Circulated in Anantapuram, Satya Sai, Vijayavada, Ysr Kadapa, Annamayya, Prakasham, Bapatla,Ntr, Karimnagar,Gunturu,East Godavari, West Godavari, Kakinada, Eluru, Sri Potti Sriramulu Nellore, Kurnool



విమానంలోని టాయిలెట్ స్పీకర్ బాక్స్‌లో రూ.4.26 కోట్ల బంగారం
అహ్మదాబాద్ విమానాశ్రయంలో ఈ బంగారం పట్టివేత

# పెట్టుబడులే లక్ష్యం
## నేడు సింగపూర్‌కు సీఎం చంద్రబాబు

- సింగపూర్ పర్యటనలో కీలక భేటీలు
- సింగపూర్ ప్రధాని, మంత్రులు, పారిశ్రామికవేత్తలతో సమావేశం
- అమరావతి నిర్మాణంపై సుర్బానా జురాంగ్ సంస్థతో చర్చలు
- 2026 సీఐఐ భాగస్వామ్య సదస్సు రోడ్‌షోలో పాల్గొననున్న ముఖ్యమంత్రి



**అమరావతి :**
ఏపీకి పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు సింగపూర్‌లో పర్యటించనున్నారు. జూన్ 14 నుంచి సాగే ఈ పర్యటనలో రాష్ట్రానికి, ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు సమీకరించడంపై ఆయన ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఇందుకోసం రేపు ఉదయం బెంగళూరు నుంచి ఆయన సింగపూర్‌కు బయలుదేరి వెళ్లనున్నారు. ముఖ్యమంత్రి వెంట పురపాలక శాఖ మంత్రి నారాయణ, పలువురు ఉన్నతాధికారులు కూడా ఈ పర్యటనకు వెళ్లనున్నారు.పర్యటనలో భాగంగా చంద్రబాబు సింగపూర్ ప్రధాని లారెన్స్ వాంగ్‌తో పాటు ఆ దేశ ఉప ప్రధాని, వాణిజ్య మంత్రి గాన్ కిమ్ యాంగ్, విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణన్, హోం మంత్రి షణ్ముగమ్ వంటి కీలక నేతలతో సమావేశమవుతారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న - మిగతా 2 లో



## కూటమి ప్రభుత్వం విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు

- ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల
- సూపర్ సిక్స్ అట్టర్ ఫ్లాప్ అయిందన్న షర్మిల
- అప్పులు చేయడంలో ప్రభుత్వం రికార్డులు సృష్టిస్తోందని ఎద్దేవా
- పాలన అంతా మాయాబజార్ లా కనిపిస్తోందని విమర్శ

**అమరావతి :**
ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న తరుణంలో... ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపించారు. ఎన్నికల - మిగతా 2 లో

## రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం విఫలం



- వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ
- నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయన్న బొత్స
- రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని విమర్శ
- సూపర్ సిక్స్ పథకాలు ఏమయ్యాయని నిలదీత

**అమరావతి :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తికాకముందే అన్ని రంగాల్లో విఫలమైందని వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ - మిగతా 2 లో

## టీఎంసీలో ముదురుతున్న సంక్షోభం..



- కేంద్ర మంత్రితో మమత సన్నిహితుడు భేటీ
- టీఎంసీలో ముదురుతున్న అంతర్గత సంక్షోభం
- కేంద్రమంత్రి భూపేందర్ యాదవ్‌తో సుదీప్ బందోపాధ్యాయ భేటీ
- ఎన్డీఏకు మద్దతిచ్చేందుకు సిద్ధమైన 20 మంది టీఎంసీ ఎంపీలు
- లోక్‌సభ స్పీకర్‌ను కలిసి ప్రత్యేక బ్లాక్‌గా గుర్తించాలని కోరనున్న తిరుగుబాటు వర్గం
- పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత మొదలైన విభేదాలు

**ఢిల్లీ :**
పశ్చిమ బెంగాల్‌లో అధికార పీఠాన్ని కోల్పోయిన తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అంతర్గత సంక్షోభం తీవ్రతరమవుతోంది. పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి అత్యంత సన్నిహితుడు, సీనియర్ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ శనివారం ఢిల్లీలో కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్‌తో భేటీ కావడం - మిగతా 2 లో

## కుప్పకూలిన భారత వాయుసేన ఎ.ఎన్-32 విమానం

- అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ప్రమాదం
- ల్యాండింగ్ సమయంలో కూలిన ఏఎన్-32 విమానం
- పైలట్ మృతి చెందినట్లు అనుమానాలు
- ప్రమాద కారణాలపై దర్యాప్తు ప్రారంభం



**ఢిల్లీ :**
అసోంలోని జోర్హాట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో శనివారం భారత వాయుసేనకు చెందిన ఎ.ఎన్-32 రవాణా విమానం ప్రమాదానికి గురైంది. ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి.వాయుసేనకు చెందిన ఈ కార్గో విమానం జోర్హాట్‌లోని వ్యూహాత్మక ప్రాధాన్యం కలిగిన రౌరియా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ పరిధిలోనే కూలిపోయినట్లు అధికారులు తెలిపారు. - మిగతా 2 లో



## ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకం

- జూన్ 30న బాధ్యతలు స్వీకరణ
- త్వరలో పదవీ విరమణ చేయనున్న జనరల్ ఉపేంద్ర ద్వివేది
- ఆయన స్థానంలో లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ బాధ్యతలు స్వీకరణ

**ఢిల్లీ :**
భారత తదుపరి ఆర్మీ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ నియామకమయ్యారు. ఈ మేరకు కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆర్మీ చీఫ్‌గా ఉన్న జనరల్ ఉపేంద్ర ద్వివేది పదవీ విరమణ కానున్న నేపథ్యంలో ధీరజ్ సేథ్ ఆ బాధ్యతలను చేపట్టనున్నారు. ఈనెల 30న లెఫ్టినెంట్ జనరల్ ధీరజ్ సేథ్ ఆర్మీ చీఫ్‌గా బాధ్యతలు బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్‌గా ఉన్న ఆయనకు సైనిక వ్యూహాల్లో అపారమైన అనుభవం ఉంది. ధీరజ్ సేథ్‌కు సైనిక - మిగతా 2 లో

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్
## కార్యకర్తలకు దిశానిర్దేశం



- సిరిసిల్లలో పార్టీ శ్రేణులతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు
- తనపై కోపంతో స్థానిక నేతలను వేధించొద్దని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి
- ధాన్యం కొనుగోళ్లలో గన్నీ బ్యాగుల కొరతపై విమర్శలు

**హైదరాబాద్ :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం సిరిసిల్లలో నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన, - మిగతా 2 లో



## కాంగ్రెస్‌లో కలకలం.. షబ్బీర్ అలీకి ఏఐసీసీ షోకాజ్ నోటీసులు

- మహిళలు, పార్టీ నాయకత్వంపై షబ్బీర్ అలీ అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపణలు
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ప్రచారం
- సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఆడియో

**హైదరాబాద్ :**
కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి. - మిగతా 2 లో

# కోవర్టుల సంగతి తేలుస్తాం
## వ్యవహారాన్ని రేవంత్ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ
- ఆమెకు సంబంధించిన వివరాలను లీక్ చేసిన తెలంగాణ కాంగ్రెస్ నేత
- అంతర్గత విచారణ ప్రారంభమైందన్న మహేశ్ గౌడ్



**హైదరాబాద్ :**
మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ తెలంగాణ కాంగ్రెస్‌లో తీవ్ర చర్చకు దారితీసింది. మీనాక్షిపై ఒక కేసు ఉన్నట్టు తెలంగాణ కాంగ్రెస్ నేతే లీక్ ఇచ్చాడని బీజేపీ నేత ఒకరు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఈ వ్యవహారంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం, రాష్ట్ర నాయకత్వం అత్యంత సీరియస్‌గా తీసుకున్నట్లు వెల్లడించారు. నామినేషన్ తిరస్కరణకు దారితీసిన పరిస్థితులు ఏమిటి, ఎక్కడ పొరపాటు జరిగింది, దీనికి బాధ్యులు ఎవరు అనే విషయాలపై ఇప్పటికే అంతర్గత విచారణ ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ వ్యవహారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని, ఎక్కడ లోపం జరిగిందో, ఎవరి పాత్ర ఉందో సమగ్రంగా సమీక్షిస్తున్నారని చెప్పారు.కాంగ్రెస్‌లో ఉండి ప్రత్యర్థి పార్టీలకు లాభం చేకూర్చే కోవర్టులను త్వరలోనే గుర్తిస్తామని మహేశ్ గౌడ్ హెచ్చరించారు. - మిగతా 2 లో

## అంకాలమ్మ తల్లి అన్నసమారాధనకు కంబాల లక్ష రూపాయలు విరాళం





**గోకవరం,జూన్13.అక్షర టైమ్స్ :** కోరుకొండ గ్రామంలో అంకాలమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు పురస్కరించుకుని, శనివారం నిర్వహించిన, అన్నసమారాధన కార్యక్రమానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళాన్ని రామసేన సభ్యులచే అందజేశారు. కంబాల శ్రీనివాసరావు అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆదేశాల మేరకు రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి తొలిత ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి పట్టు చీరను అలంకరించి, పూజలు నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా రామసేన సభ్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు అమెరికాలో ఉన్నప్పటికీ ఆయన సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఈ అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆ విరాళం చెక్కును రామసేన సభ్యులు బీజేపీ నాయకులు కమిటీ సభ్యులకు ఆలయం వద్ద అందజేశారు. ఈ కార్యక్రమంలో బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, దేశాల నరేష్, బత్తిన వీరాంజనేయులు, నాగరమేష్, వీరాంజలి, రాయపాటి సత్యనారాయణ, చింతల కన్నారావు, తుమ్మల బుజ్జి, ధార శ్రీను, మళ్ల ఆదిశేషు, బుల్లబ్బాయి, కాకర దుర్గరావు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
ప్రకాశం, బాపట్ల, పల్నాడు జిల్లా

# పొగాకు రైతులను తక్షణమే ఆదుకోవాలి

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 500 కోట్లు కేటాయించాలి**

**కైపు వెంకటకృష్ణా రెడ్డి**





**దర్శి,జూన్13.అక్షర టైమ్స్ :** పొదిలి పొగాకు క్లస్టర్ పరిధిలో ఉన్న దర్శి నియోజకవర్గంలోని దర్శి, దొనకొండ, కురిచేడు మండలాల పొగాకు రైతులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అసంఘటిత కార్మికుల మరియు ఉద్యోగుల చైర్మన్, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి పొదిలి పొగాకు బోర్డు వద్ద సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి పొగాకు బోర్డు సూపర్వైజర్‌తో మాట్లాడిన ఆయన, ప్రస్తుతం పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వేలం విధానం, ధరల పరిస్థితిపై చర్చించారు. నేడు పొగాకు వేలంలో కేజీ ధర గరిష్టంగా 248, కనిష్టంగా 212 మాత్రమే పలకడం అత్యంత దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగు ఖర్చులు భారీగా పెరిగిన నేపథ్యంలో ఈ ధరలు రైతులకు తీవ్ర నష్టాలను మిగులుస్తున్నాయని పేర్కొన్నారు. పొగాకు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, "ఆత్మహత్యలే శరణ్యం" అన్న పరిస్థితి నెలకొనడం బాధాకరమని అన్నారు. రైతుల కష్టాలను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 500 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 500 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించి సహాయక ప్యాకేజీ ప్రకటించాలని కైపు వెంకటకృష్ణా రెడ్డి కోరారు. అదేవిధంగా గిట్టుబాటు ధరలు కల్పించి, రైతులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పొగాకు రైతుల సమస్యలను ఉన్నతాధికారులు, ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ తరఫున నిరంతరం పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొని తమ సమస్యలను వివరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ కైపు వెంకటకృష్ణా రెడ్డి పేర్కొన్నారు.

## 10 గంటల నుంచి ' మీకోసం '

**గతంలో మాదిరిగానే నిర్వహిస్తామన్న కలెక్టర్**



**ఒంగోలు,జూన్13.అక్షర టైమ్స్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( మీకోసం ) కార్యక్రమాన్ని ఇకనుంచి గతంలో మాదిరిగానే ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు నిర్వహిస్తామని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. వేసవి కాలంలో వడగాల్పుల దృష్ట్యా ఇప్పటివరకు ఉదయం 8:00 గంటల నుంచి 11:00 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం నిర్వహించింది. ఎండలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో ఈనెల 15వ తేదీ నుంచి గతంలో మాదిరిగానే ఉదయం 10:00 గంటల నుంచి 1:00 గంట వరకు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. దూర ప్రాంతం నుంచి ఒంగోలు కలెక్టరేట్ కు వచ్చే ప్రజలు ఈ మార్పును గమనించి, సమస్య పరిష్కారం కోసం ' మీకోసం ' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

## గోనుగుంట్ల కృష్ణమూర్తి కి శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్ కడియాల



**దర్శి,జూన్13.అక్షర టైమ్స్ :** వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలం, గోపువారి పాలెం గ్రామంలో గోనుగుంట్ల కృష్ణమూర్తి సంతాప కార్యక్రమానికి రాష్ట్ర టీడీపి డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావు , ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రద్ధాంజలి ఘటించిన వారిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు గోనుగుంట కోటేశ్వరరావు, నల్లపాటి రాము తదితర నాయకులు పాల్గొన్నారు.

## 'సర్ ' కార్యక్రమంలో భాగంగా వివిధ పార్టీ నాయకులకు అవగాహన కల్పించిన స్థానిక ఎమ్మార్వో





**గోకవరం,జూన్13.అక్షర టైమ్స్ :** సర్ కార్యక్రమంలో భాగంగా గౌరవ గోకవరం మండల తాసిల్దార్ రామకృష్ణ గారి అధ్యక్షతన మండలంలో ఉన్నటువంటి భారతీయ జనతా పార్టీ తెలుగు దేశం జనసేన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన ప్రముఖులు హాజరై ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రయత్నంలో భాగంగా కొత్త ఓట్లు నమోదు ప్రక్రియతో పాటు చనిపోయిన వారు ఓట్లు తీసివేయడం మరియు ఓటరుయొక్క పూర్తి వివరాలు డేటాలో పొందుపరిచే విధంగా ఈ కార్యక్రమాన్ని తీర్చిదిద్దడం జరిగిందని గౌరవ ఎమ్మార్వో రామకృష్ణ గారు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం పట్ల అవగాహన కల్పించి మండలంలోని 64 బూత్లలో ప్రతి పార్టీకి పిఎస్ కి ఒక్కరు చొప్పున బిఎల్ఎ లు మరియు బి ఎల్ ఓ కలిసి మండలంలో ఉన్నటువంటి ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఓటరు డేటా అప్లికేషన్ లో ఎంటర్ చేయించి వారి యొక్క సంతకాన్ని తీసుకుని అప్లికేషన్లు బిఎల్ఓ కి అందజేయాలని తెలియజేశార ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తరఫున గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్నదొర స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్తి వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ముప్పిడి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నుండి నాగంవెంకటపతి జనసేన నుండి దోసపాడు చిన్న సుబ్బారావు కాంగ్రెస్ పార్టీ నుండి కోడి శ్రీనివాసరావు.

## కొరివి పెద్ద రామకోటయ్య కన్నుమూత

**ప్రగాఢ సంతాపం తెలియజేసిన**


**చేసిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**



**దర్శి,జూన్13.అక్షర టైమ్స్ :** దర్శి మండలం, లంకోజనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొరివి పెద్ద రామకోటయ్య అనారోగ్య కారణంచే శనివారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి విచారం వ్యక్తం చేసి, ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# వర్షంలోనూ ప్రజాసేవలో సైబరాబాద్ పోలీసులు

**అప్రమత్తంగా ఉండాలని కమిషనరేట్ విజ్ఞప్తి**





**శేర్లింగంపల్లి,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు క్షేత్రస్థాయిలో రంగంలోకి దిగారు. వాతావరణ మార్పుల వల్ల తలెత్తే ఇబ్బందులను అధిగమించేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది రోడ్లపైనే ఉంటూ ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ**

నగరంలోని ప్రధాన కూడళ్లు, తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఉండే ప్రాంతాలు, అలాగే వర్షపు నీరు ఎక్కువగా నిలిచే లోతట్టు ప్రాంతాలపై ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, ట్రాఫిక్ సజావుగా సాగేలా నిరంతరం శ్రమిస్తున్నారు.

**ప్రజలకు అండగా లా అండ్ ఆర్డర్ సిబ్బంది**

మరోవైపు, లా అండ్ ఆర్డర్ సిబ్బంది సైతం రంగంలోకి దిగి వర్షం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలకు తక్షణ సహాయాన్ని అందిస్తున్నారు. ముఖ్యంగా నీరు నిలిచిన రోడ్లు, ప్రమాదకరంగా మారిన ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ, అటువైపు వెళ్లకుండా ముందస్తు సూచనలు జారీ చేస్తున్నారు.

**అత్యవసర పరిస్థితులకు సిద్ధం:**

వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా తక్షణమే స్పందించేందుకు సైబరాబాద్ పోలీస్ యంత్రాంగం పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోందని అధికారులు వెల్లడించారు.

**పోలీసుల విజ్ఞప్తి**

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని సైబరాబాద్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వాహనదారులు రోడ్లపై ప్రయాణించేటప్పుడు అత్యంత జాగ్రత్తలు వహించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ పోలీసుల సూచనలను తప్పనిసరిగా పాటించి సహకరించాలని కోరారు.

## పోలీసుల అవగాహన సదస్సు

**మహిళల భద్రత,సైబర్ నేరాలపై చైతన్యం**





**సీతానగరం,జూన్13.అక్షర టైమ్స్ :** సీతానగరం పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘుదేవపురం గ్రామ పంచాయతీలో శనివారం పోలీసులు అవగాహన సమావేశం నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు, నార్త్ జోన్ డీఎస్పీ సీహెచ్ జీవన మార్గదర్శ కత్వంలో, కోరుకొండ సీఐ ఎస్‌వీబీఎస్ మూర్తి సూచనలతో నూతన ఎస్ఐ ఎల్. శ్రీను నాయక్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు, యువత, విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మహిళల సంక్షేమం,భద్రత, చట్టపరమైన రక్షణ అంశాలపై అవగాహన కల్పించారు.

# పెండింగ్ బిల్లుల విడుదలకై 'చలో హైదరాబాద్'

**కాంట్రాక్టర్ల మహాసభ పోస్టర్ ఆవిష్కరణ**



**శేరిలింగంపల్లి,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** రాష్ట్రంలో సుదీర్ఘకాలంగా పేరుకుపోయిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్టర్లు ఉద్యమబాట పట్టారు. ఇందులో భాగంగా నిర్వహించ తలపెట్టిన 'చలో హైదరాబాద్' మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని 'బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా' భవనంలో కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఘనంగా ఆవిష్కరించారు.

**రోడ్డున పడ్డ మధ్యతరగతి కాంట్రాక్టర్లు**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంట్రాక్టర్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. తెలంగాణవ్యాప్తంగా ఐదు లక్షల నుండి కోటి రూపాయల లోపు చిన్న తరహా, మధ్యతరగతి పనులు చేసే కాంట్రాక్టర్లే అత్యధికంగా ఉన్నారని వారు తెలిపారు. పెద్ద బిల్డర్లకు ఆర్థిక వెసులుబాటు ఉన్నప్పటికీ, అప్పులు తెచ్చి ప్రభుత్వ పనులు చేసిన చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని కన్నీటిపర్యంతమయ్యారు. "గత ఐదేళ్లుగా బిల్లులు రాకపోయినా ఓపిక పట్టాం. ఉన్న ఆస్తులు, ఇళ్లు తాకట్టు పెట్టాం. బ్యాంక్ బ్యాలెన్స్‌లు శూన్యమయ్యాయి. అప్పులు ఇచ్చిన వారు ఇంటిపైకి వస్తుంటే తలదాచుకోలేక, ఇంటికి వెళ్లలేక రోడ్లపై పడ్డాం. ప్రభుత్వం మమ్మల్ని ఎందుకు ఇంత చిన్నచూపు చూస్తోంది?" అని కాంట్రాక్టర్లు ప్రశ్నించారు.

**కొత్త ప్రభుత్వంపైనా నిరాశే..**

గత ప్రభుత్వం తమ బిల్లులను పక్కన పెట్టడంతో తీవ్ర నష్టాలు చవిచూశామని, అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వమైనా తమ్ము ఆదుకుంటుందని ఆశించామని.. కానీ ఇక్కడా నిరాశే ఎదురవుతోందని వారు వాపోయారు. రాష్ట్రంలో అన్ని రకాల సంక్షేమ పథకాలకు వందల కోట్లు కేటాయిస్తున్న ప్రభుత్వం, రాత్రింబగళ్లు కష్టపడి ప్రభుత్వ పనులు పూర్తి చేసిన తమ బకాయిలను ఎందుకు చెల్లించడం లేదని నిలదీశారు.

**నాగర్‌కర్నూల్ ఘటనపై ఆవేదన**

పెండింగ్ బిల్లులు రాకపోవడం, అప్పుల బాధలు తాళలేక ఇటీవల నాగర్‌కర్నూల్ జిల్లాలో ఓ చిన్న తరహా కాంట్రాక్టర్ ఆత్మహత్య చేసుకున్న సంఘటన తమ దయనీయ స్థితికి అద్దం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో 'చలో హైదరాబాద్' మహాసభ ద్వారా తమ నిరసనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పలువురు వైసీపీ కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి





**కావలి,జూన్13.అక్షర టైమ్స్ :** ఆయా సమస్యలతో, వ్యాధి బాధలతో ఉన్న వైసిపి కుటుంబ సభ్యులను కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి శనివారం పరామర్శిం చారు. కావలి రూరల్ మండలం కొన దీన్నే, గుమ్మడిబందల గ్రామాలలో పర్యటించారు. సందర్భంగా ఆయనపై కార్యకర్తలు చూపే ప్రేమ వారు చూపే అనురాగం ఆప్యాయతల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి, బాధ్యతను కనపరిచారు. గత కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతున్న కోనదిన్నె గ్రామానికి చెందిన మాజీ ఉపాధ్యక్షులు కమలాపురి రమణయ్య ను, అలాగే గుమ్మడి బందల గ్రామ వాసి వైసిపి కుటుంబ సభ్యులు వలపర్ల తిరుపతిరావు ఇటీవల ప్రమాదానికి గురై నడవలేని స్థితిలో ఉన్నాడని తెలుసుకొని వెళ్లి పరామర్శించారు. అలాగే అదే గ్రామానికి చెందిన గ్రామ వాలంటీర్ జమున నంద అనే వ్యక్తి ఇటీ పార్షియల్ పెరాలసిస్ వ్యాధితో మరియు మానసిక సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పరామర్శించి కార్యకర్తల పట్ల చిత్తశుద్ధిని కనపరిచారు. సందర్భంగా వారికి కొంత ఆర్థిక చేయూతను అందించినట్లు తెలిసింది. మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి పట్ల కార్యకర్తలు చూపుతున్న ప్రేమ పట్ల వారికి మనోధైర్యాన్ని ఇచ్చి ధైర్యపరిచారు. వారికి మనోధైర్యాన్నిస్తూ అన్ని విధాల తానున్నానంటూ తన సైన్యంతో బాధలో ఉన్న కుటుంబాలను పరామర్శిస్తూ, గ్రామంలో వారి కుటుంబాలలో ఉన్న సమస్యలు తెలుసుకుంటూ , త్వరలో మన ప్రభుత్వం వస్తుంది ధైర్యంగా ఉండండి అంతా మేలు జరుగుతుంది పైన భగవంతుడు ఉన్నాడు మంచి రోజులు వస్తాయి అని ప్రతి కుటుంబానికి ధైర్యాన్ని నింపారు. ఆయన వెంట ఆయా ప్రాంతాల వైసీపీ నాయకులు ఉన్నారు.

## ఉప్పల్ కురుమనగర్, ఉప్పల్ హిల్స్‌లో రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,జూన్ 13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ హరి మోహన్ రెడ్డి :** ఉప్పల్ డివిజన్ పరిధిలోని కురుమనగర్, ఉప్పల్ హిల్స్ కాలనీల్లో రూ.2 కోట్ల 50 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్లు, స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను ఉప్పల్ మాజీ కార్పొరేటర్, రజిత పరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసుల తో కలిసి శనివారం పరిశీలించారు.రూ.79 లక్షలతో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ, రూ.1 కోటి 72 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇటీవల కాలనీల్లో పర్యటించిన సందర్భంగా స్థానికులు కోరిన వెంటనే సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయిస్తానని రజిత గారు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా కాలనీ వాసులతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించిన రజిత , నాణ్యతలో రాజీ పడకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రేవంతన్న ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. ఉప్పల్ ప్రజల కష్టం తీర్చడమే మా లక్ష్యం. వర్షాకాలంలో నీరు నిలవకుండా డ్రైనేజీ, గుంతలు లేని రోడ్ల కోసమే ఈ నిధులు. ఇది ఇందిరమ్మ రాజ్యం, ఇది ప్రజా పాలన అని అన్నారు.ఈ కార్యక్రమంలో దుర్గం నవీన్ యాదవ్, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గోవింద్ కుమార్ స్వామి, పి. రామచందర్, గోవిందు, టి. మల్లేష్, ఎం. సుధాకర్ రెడ్డి, అక్కు రవి, టి. శ్రీనివాస్ రెడ్డి, పెంచలయ్య, సుబ్బారెడ్డి, సంధ్య, రాజయ్య గౌడ్, రాజు, నరేందర్, నాంపల్లి వెంకన్న, సిహెచ్ రమేష్, పి. నరేష్, సాయి, వెంకటేష్, సంపత్, రాజు, హరీష్, ఉపేందర్, ఎస్. రామస్వామి, ఎం. రాములు, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

www.akshratimes.com

# అక్షర టైమ్స్

తెలుగు దినపత్రిక

మా అక్షరం ప్రజల పక్షం

గ్రేటర్ హైదరాబాద్, ఈస్ట్ గోదావరి, కాకినాడ జిల్లా, వెస్ట్ గోదావరి, ఏలూరు జిల్లా

## సాయినగర్‌లో ప్రజా సమస్యలపై గౌతమ్ గౌడ్ పర్యటన

**హఫీజ్‌పేట్,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** మియాపూర్ డివిజన్ పరిధిలోని సాయినగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్లింగ్ గౌతమ్ గౌడ్ విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ఆయన అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ పర్యటనలో వాటర్ వర్క్స్ మేనేజర్ గురునాథ్, ఏఈ ప్రతాప్, వర్క్ ఇన్‌స్పెక్టర్లు దాస్, ప్రసాద్ తదితరులు గౌతమ్ గౌడ్‌తో పాటు పాల్గొన్నారు.ప్రజల ఇబ్బందులపై ఆరా.పర్యటనలో భాగంగా గౌతమ్ గౌడ్ కాలనీ ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కాలనీలో తాగునీటి సరఫరాలో ఎదురవుతున్న అంతరాయాలు, ఇతర మౌలిక వసతుల కొరతపై స్థానికులు ఆయనకు వివరించారు. సమస్యలు ఉన్న ప్రాంతాలను ఆయన అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.

**త్వరలోనే సమస్యల పరిష్కారం:** గౌతమ్ గౌడ్ ఈ సందర్భంగా బాల్లింగ్ గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. కాలనీవాసులు ఎదుర్కొంటున్న



నీటి సరఫరా మరియు ఇతర సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులతో మాట్లాడామని తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు."ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నా నిరంతర కృషి కొనసాగుతుంది. స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చూస్తాం



అన్నారు.బాల్లింగ్ గౌతమ్ గౌడ్ ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ, తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందిస్తున్న బాల్లింగ్ గౌతమ్ గౌడ్‌కు సాయినగర్ కాలనీ వాసులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## చందానగర్‌లో ఘనంగా 'విడ స్కూల్' ప్రారంభోత్సవం పాల్గొన్న మారబోయిన రవి యాదవ్





**శేర్లింగంపల్లి, జూన్13. అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** చందానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'విడ స్కూల్' ప్రారంభోత్సవ వేడుక ఈరోజు అత్యంత ఘనంగా జరిగింది. కాశీ ప్రేమ్ నాథ్ యాదవ్ మరియు వారి బృందం సంయుక్తంగా స్థాపించిన ఈ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు మారబోయిన రవి యాదవ్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.ఈ సందర్భంగా రవి యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, చందానగర్ ప్రాంతంలో అధునాతన వసతులతో సరికొత్త విద్యాసంస్థను అందుబాటులోకి తెచ్చిన కాశీ ప్రేమ్ నాథ్ యాదవ్ బృందానికి, యాజమాన్యానికి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.నాణ్యమైన విద్యతోనే సమాజ నిర్మాణం "ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులకు కేవలం పుస్తక జ్ఞానమే కాకుండా, నాణ్యమైన విద్యను అందించడం ఎంతో అవసరం. భవిష్యత్ తరాలకు ఉత్తమ విద్యను అందించే ఒక గొప్ప విద్యా కేంద్రంగా ఈ పాఠశాల ఎదగాలి" అని రవి యాదవ్ ఆశాభావం వ్యక్తం చేశారు.?విద్యార్థులు చదువుతో పాటు సమాజానికి ఉపయోగపడే మంచి విలువలను, క్రమశిక్షణను అలవరచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యమైన విద్యను అందిస్తూ సమాజ నిర్మాణంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషించాలని రవి యాదవ్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

### పాపిరెడ్డి కాలనీలో భారీగా చేరిన మహిళలు

**శేరిలింగంపల్లి,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని పాపిరెడ్డి కాలనీలో బీఆర్ఎస్ పార్టీకి రోజురోజుకూ ఆదరణ పెరుగుతోంది. నేడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీ మరబోయిన రవి యాదవ్ సమక్షంలో, స్థానిక నాయకులు చందు నాయక్ మరియు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో మహిళలు, స్థానిక ప్రజలు అధికారికంగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వచ్చిన వారికి మరబోయిన రవి యాదవ్ గులాబీ కండువాలు కప్పి ఘనంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పాలనపై మరబోయిన రవి యాదవ్ తీవ్ర విమర్శలు ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

**ఆయన మాట్లాడిన ముఖ్యమైన అంశాలు**

**మహిళలకు తీవ్ర నిరాశ:**

మహిళల సంక్షేమం పేరుతో భారీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేడు వారిని పూర్తిగా నిరాశపరిచింది.



ఉచిత బస్సు ప్రయాణం అంటూ ప్రచారం చేసుకుంటూనే, మరోవైపు పెంచిన ఛార్జీల భారం ద్వారా సామాన్యుల జేబులకు గండి కొడుతోందని కేసీఆర్ హయాంలోనే సంక్షేమం గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ మహిళల సంక్షేమం కోసం విప్లవాత్మక పథకాలను అందించారు.కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, పోషకాహార కిట్లు వంటి పథకాలతో లక్షలాది కుటుంబాలకు పెద్దన్నలా అండగా నిలిచారు. అందుకే ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ వైపు ఆశగా చూస్తున్నారని ప్రజా సమస్యల విస్మరణ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేసింది. మహిళలు, పేదలు, యువత, కార్మికులు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కేవలం బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా విశ్వసిస్తున్నారు. భారీగా తరలివచ్చిన శ్రేణులు. ఈ చేరికల కార్యక్రమంలో స్థానిక మహిళలు, బీఆర్ఎస్ ముఖ్యాధికారులు, కార్యకర్తలు, యువజన నాయకులు మరియు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి అందరూ సహకరించాలి

### ముసునూరులో ఆపరేషన్ క్లీన్ స్వీప్

### పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి




**కావలి,జూన్13.అక్షర టైమ్స్ :** పరిశుభ్రమైన పట్టణ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని కావలి శాసన సభ్యులు డివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముసునూరు 15వ వార్డులో నిర్వహించిన "ఆపరేషన్ క్లీన్ స్వీప్" కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. వార్డులోని ప్రధాన వీధులు, కాలువలు, చెత్త నిల్వ ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే పరిశుభ్రమైన పట్టణ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్య రక్షణకు పారిశుధ్యమే ప్రధానమని పేర్కొంటూ, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన చెత్త సేకరణ వ్యవస్థను వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులకు పారిశుద్ధ్య నిర్వహణపై పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే, వార్డులో పరిశుభ్రత పనులు నిరంతరం కొనసాగాలని ఆదేశించారు. ప్రజా భాగస్వామ్యంతో కావలిని మరింత పరిశుభ్రమైన, ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డి.ఈ సాయిరాం, స్థానిక నాయకులు వెంకట్రావు, వెంకటస్వామి, కూటమి నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి బాటలో కొండాపూర్ - కానీ రాఘవేంద్ర కాలనీలో ఇంకా మట్టి రోడ్లేనా.?

### జీహెచ్ఎంసీ అధికారుల, పాలకుల నిర్లక్ష్యంపై మండిపడ్డ కార్పొరేటర్ అభ్యర్థి అలావుద్దీన్ పటేల్

**కొండాపూర్,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఎం.ఈరన్న :** భారతదేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఐటీ హబ్‌గా పేరుగాంచిన శేర్లింగంపల్లి నియోజకవర్గంలో, ఇప్పటికీ మట్టి రోడ్లు ఉన్నాయంటే ఎవరైనా నమ్ముతారా అవును మీరు విన్నది నిజమే.! కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో నేటికీ రోడ్లు అధ్వాన్నంగా, మట్టిమయంగా దర్శనమిస్తున్నాయి. దీనిపై కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి అలావుద్దీన్ పటేల్ (మొహమ్మద్ పటేల్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**కాలనీవాసుల ఆవేదన:**

టాక్స్ డబ్బులు ఎటు పోతున్నాయి.? ఈ సందర్భంగా అలావుద్దీన్ పటేల్ మాట్లాడుతూ, రాఘవేంద్ర కాలనీ ప్రజలు ప్రభుత్వానికి అందరికంటే ఎక్కువగా పన్నులు (టాక్స్) చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. "ప్రజలు కష్టపడి కడుతున్న పన్నుల డబ్బులు ఏమవుతున్నాయి ఇంత భారీగా రెవెన్యూ వస్తున్నా ఈ కాలనీపై ఎందుకు ఇంత పక్షపాతం?" అని ఆయన ప్రశ్నించారు. జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక పాలకుల ఘోర నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆయన మండిపడ్డారు.

**అనారోగ్యాల బారిన పడుతున్న వృద్ధులు, చిన్నపిల్లలు**

రోడ్లు సరిగ్గా లేకపోవడంతో వాహనాలు వెళ్లేటప్పుడు లేచే విపరీతమైన దుమ్ము, ధూళి కారణంగా కాలనీలోని చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర శ్వాసకోస సమస్యలు, అస్తమా వంటి వ్యాధుల బారిన పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాత్రి వేళల్లో స్వల్పంగా వర్షం పడినా ఈ మట్టి రోడ్లన్నీ బురదమయంగా మారుతున్నాయి. ద్విచక్ర వాహనదారులు, కాలినడకన వెళ్లేవారు జారిపడి తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడటం పాలకులకు తగదు" అని పటేల్ హెచ్చరించారు.

**తక్షణమే సీసీ లేదా బీటీ రోడ్లు వేయాలి**

రాఘవేంద్ర కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలనీలో అధ్వాన్నంగా ఉన్న మట్టి రోడ్ల స్థానంలో యుద్ధప్రాతిపదికన సీసీ రోడ్లు లేదా బీటీ రోడ్లు వేసి, కాలనీని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేయాలని ఆయన మనసారా



కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం కొనసాగుతుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## నాగార్జున స్కూల్ విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు



**పొదలకూరు,జూన్13.అక్షర :-రిపోర్టర్ ఆనంద్ :** ట్రిపుల్ ఐటీ ప్రవేశాల ఎంపికకు సంబంధించి శనివారం విడుదలైన ఫలితాల్లో పొదలకూరు పట్టణానికి చెందిన విద్యార్థి మేకల పూర్ణ చందు ప్రతిష్టాత్మక నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. ఈ విజయంతో కుటుంబ సభ్యులతో పాటు పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.పొదలకూరు పట్టణంలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పూర్ణ చందు పదో తరగతి విద్యను అభ్యసించాడు.ఇటీవల విడుదలైన ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 600 మార్కులకు గాను 589 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. అదే కృషి, పట్టుదలతో ట్రిపుల్ ఐటీ ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకుని నూజివీడు ట్రిపుల్ ఐటీలో సీటు దక్కించుకున్నాడు.గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి అత్యున్నత సాంకేతిక విద్యను అందించే ప్రతిష్టాత్మక విద్యాసంస్థలో ప్రవేశం పొందడం విశేషమని పలువురు కొనియాడుతున్నారు.సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన పూర్ణ చందు క్రమశిక్షణతో చదువుతూ ఈ ఘనత సాధించడం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు.ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ, తమ కుమారుడు చిన్నప్పటి నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించేవాడని తెలిపారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, స్వీయ కృషి వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.పూర్ణ చందు సాధించిన విజయంపై నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న నాణ్యమైన విద్యకు ఇది నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థి భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.పూర్ణ చందు విజయం పాఠశాలకు మాత్రమే కాకుండా పొదలకూరు పట్టణానికే గర్వకారణమని స్థానిక విద్యావేత్తలు, ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## ఏపీ లిక్కర్ రవాణా కుంభకోణం

### ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు రాజశేఖర్ రెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ మాజీ ఎండీ అరెస్ట్

ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణానికి అనుబంధంగా జరిగిన మద్యం రవాణా టెండర్ల స్కామ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా ఈడీ అధికారులు హైదరాబాద్‌లోని ఐదు ప్రాంతాల్లో చేపట్టిన సోదాల్లో కీలక ఆధారాలు లభించాయి. గురువారం నిర్వహించిన ఈ దాడుల్లో ఒక లగ్జరీ కారుతో పాటు రూ. 94.5 లక్షల విలువైన ఖరీదైన గడియారాలు, లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు.ఈ మేరకు ఈడీ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కేశిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కేశిరెడ్డి, దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి, విజయ నరసింహారెడ్డి, వల్లు సందీప్, కరుమూరి నాగేశ్వరరావు, కరుమూరి సునీల్ కుమార్‌లకు చెందిన ఐదు ప్రాంగణాల్లో మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పద జాయింట్ వెంచర్ ఒప్పందాలు, లెక్కల్లో చూపని నగదు లావాదేవీలకు సంబంధించిన పత్రాలు, ఆస్తుల డాక్యుమెంట్లు తదితర కీలక ఆధారాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది.ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు రాజ్ కేశిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ (ఏపీఎస్‌బీసీఎల్) మాజీ మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవ రెడ్డిని ఈడీ అరెస్టు చేసింది. వారిని ప్రత్యేక పీఎంఎల్‌ఏ కోర్టులో హాజరుపరచగా, జూన్ 25 వరకు న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ కుంభకోణానికి రాజ్ కేశిరెడ్డి ప్రధాన సూత్రధారిగా వ్యవహరించినట్లు ఈడీ గుర్తించింది. ప్రభుత్వంలో ఐటీ సలహాదారుగా ఉన్న సమయంలో తన రాజకీయ, పరిపాలనా ప్రభావాన్ని ఉపయోగించి, అప్పటి ఏపీఎస్‌బీసీఎల్ ఎండీ వాసుదేవ రెడ్డి, అతని సన్నిహితుడు తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మద్యం రవాణా టెండర్ల విధానాన్ని తమకు అనుకూలంగా మలచుకున్నారని ఆరోపించింది.ఈ కేసులో ఏపీ సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. అదనపు ప్రధాన కార్యదర్శి (విజిలెన్స్) ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసులో ప్రభుత్వ ఖజానాకు రూ. 195.33 కోట్ల నష్టం వాటిల్లినట్లు పేర్కొన్నారు. మద్యం రవాణా టెండర్ నిబంధనలను ఉద్దేశపూర్వకంగా మార్చి, సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఎస్‌సీఎస్‌పీఎల్), అనంతరం ప్రసాద్ ట్రాన్స్‌పోర్ట్స్ సంస్థలకు అనుకూలంగా రూపొందించినట్లు ఈడీ గుర్తించింది. ఈ సంస్థలు కేవలం నామమాత్రంగానే పనిచేయగా, వాస్తవ ఆర్థిక, నిర్వహణ నియంత్రణ మాత్రం రాజ్ కేశిరెడ్డి, వాసుదేవ రెడ్డి అనుచరుల చేతుల్లోనే ఉన్నట్లు పేర్కొంది.డిపోల నుంచి రిటైల్ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా వ్యవస్థను ఉపయోగించి అక్రమ లాభాలు ఆర్జించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. రాజ్ కేశిరెడ్డి, తుకేకుల ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి, అంజని కుమార్‌లు వాసుదేవ రెడ్డి సహకారంతో సాధారణ మార్కెట్ రేట్ల కంటే అధిక ధరలకు రవాణా టెండర్లు పొందేలా వ్యవహరించి, నేరపూరిత ఆదాయాన్ని సృష్టించినట్లు ఈడీ ఆరోపించింది. టెండర్ ప్రక్రియలో పాల్గొని కాంట్రాక్టును దక్కించుకోవడానికి ఎస్ఎస్‌సీఎస్‌పీఎల్‌ను ముందస్తు సంస్థగా ఉపయోగించారని, అయితే రవాణా పనుల అసలు నిర్వహణ కిరణ్ కుమార్ రెడ్డి, అతని అనుచరుల చేతుల్లోనే ఉండేదని, వారంతా రాజ్ కేశిరెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేసినట్లు ఈడీ దర్యాప్తులో తేలిందని వెల్లడించింది.

# బాబు చేస్తున్న అభివృద్ధినీ చూసి ఆకర్షితులైన ప్రజలు

**టిడిపి తీర్థం పుచ్చుకున్న వైనం**

**ముసునూరు లో సమస్య మీది పరిష్కారం మాది**

**పలువురు చేరికలను ఆహ్వానించిన ఎమ్మెల్యే కృష్ణారెడ్డి**







**కావలి,జూన్13.అక్షర టైమ్స్ :** రాష్ట్రంలో నారా చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని కావలి శాసనసభ్యులు డివి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని 15వ వార్డు ముసునూరు లో సమస్య మీది పరిష్కారం మాది అనే కార్యక్రమం శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారెడ్డి ఇంటింటికి తిరుగుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని చూసి, కావలి ఎమ్మెల్యే పట్టుదలను చూసి పలు కుటుంబాలకు చెందిన వారు ఎమ్మెల్యే సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, బిట్రగుంట వెంకట్రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పసుపులేటి సుధాకర్ అనుచరులు అయిన వల్లెపు తిప్పరాజు, వల్లెపు శ్రీనివాసులు, వల్లెపు తిరుపతిరావు, వల్లెపు నవీన్, వల్లెపు ప్రసాద్, బెల్లంకొండ బలరాం, వల్లెపు రాజు, ఉప్పు ఏడుకొండలు, దేవర్ల శీను తదితరులు తమ కుటుంబ సభ్యులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తూ, తెలుగుదేశం పార్టీ ప్రజల ఆశయాల కోసం పనిచేసే పార్టీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధి అవకాశాల పెంపు, పారదర్శక పాలన వంటి అంశాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసి ప్రజలు స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులు అవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఉప్పు వెంకటస్వామి, టిడిపి నాయకులు సింగమనేని హరిబాబు, బిట్రగుంట వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కావలి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి శ్రేణులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ అభిమానులు పాల్గొన్నారు. సందర్భంగా రెండు సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి నీ తలంచుకొని కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# పొదలకూరు మండలంలో కాకాణి సుడిగాలి పర్యటన





**పొదలకూరు,జూన్13.అక్షర టైమ్స్:-రిపోర్టర్ ఆనంద్ :** పొదలకూరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటించారు. మండలంలోని సూరాయపాలెం, మహమ్మదా పురం,పొదలకూరు గ్రామాలలో పర్యటించిన అనంతరం పొదలకూరులో మీడ సమావేశం నిర్వహించారు.పొదలకూరులో ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్న పెదమల్లు రమణారెడ్డి,రత్నా రెడ్డి లను పరామర్శించిన అనంతరం ఇటీవల మృతి చెందిన లక్కు తిరుపాల్ రెడ్డి గారి కుటుంబ సభ్యులను, గడ్డం శ్రీధర్ రెడ్డి మాతృమూర్తి శ్రీమతి రమణమ్మ మరణించడంతో శ్రీధర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు వెన్నుపోటు పాలనకు రెండేళ్లు నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించామని తెలిపారు.జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాల రోజు,నాటి నుంచి, నిన్నటి రోజు జూన్ 12న చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజు వరకు నిరసన కార్యక్రమాలు కొనసాగాయన్నారు.ఈ నెల జూన్ 4, 5 తేదీల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల వారీగా నిరసనలు చేపట్టామన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టో, చంద్రబాబు హామీ ఇచ్చిన బాండ్లు, విడుదల చేసిన పత్రికా ప్రకటనల తాలూకు కాపీలను నిరసన తెలిపి మంటలలో తగలబెట్టామని పేర్కొన్నారు.చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ ముమ్మాటికీ అమలు చేయలేదని ప్రజలకు వివరించామని తెలిపారు.జూన్ 8, 9 తేదీల్లో అన్ని వర్గాల ప్రజలతో సదస్సులు నిర్వహించి, ముఖాముఖి కార్యక్రమాల ద్వారా వారి అభిప్రాయాలను, సమస్యలను తెలుసుకున్నామని పేర్కొన్నారు.జూన్ 12 న ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 175 నియోజకవర్గాల్లో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేశామన్నారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'వెన్నుపోటుకు రెండేళ్లు' పేరుతో చేపట్టిన కార్యక్రమాలకి ప్రజల నుంచి స్వచ్ఛందంగా, ఎక్కడా లేని విధంగా విశేష స్పందన లభించిందన్నారు.చంద్రబాబు ఇచ్చిన బోగస్ హామీలను నమ్మి తాము మోసపోయామనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించారన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు అనేక రకాల అబద్ధపు వాగ్దానాలు చేసి, అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యాడన్నారు.చంద్రబాబు మీద అసంతృప్తితోనే ప్రజలుపెద్ద ఎత్తున తరలివచ్చి మా నిరసనలకు మద్దతు తెలిపారన్నారు. వైఎస్సార్సీపీ చేపట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్లు' కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుండి, పార్టీ కార్యకర్తల నుండి విశేషమైన స్పందన లభించిందన్నారు.వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసి, తమ అమూల్యమైన సలహాలు, సూచనలు అందించిన ప్రజలందరికీ పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.వైఎస్సార్సీపీ కార్యక్రమాలకు పోటీగా చంద్రబాబు నియోజకవర్గాల్లో సభలు పెట్టాలని చూశాడు, అయితే స్థానిక తెలుగుదేశం నాయకులే చేతులెత్తేసి 'మా వల్ల కాదు, మేము సభలు నిర్వహించలేం' అని ముఖం చాటేశారన్నారు. చంద్రబాబు సభలకు ప్రజాదరణ కరువైంది, తిరుపతి సభలో చంద్రబాబు ప్రజలకు చేసింది ఏమీ లేదు కాబట్టి ఫలానా పనులు ప్రజలకు చేశామని చెప్పుకోలేకపోయాడన్నారు .దీనివల్ల తప్పనిసరి పరిస్థితుల్లో తిరుపతిలో ఒక మొక్కుబడి సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని, కేవలం ఆత్మ స్తుతి కోసమే చంద్రబాబు రకరకాల మాటలు మాట్లాడాడన్నారు.చంద్రబాబు ప్రసంగమంతా తడబాటుతో కూడి ఉందన్నారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ఆడబిడ్డ నిధి ఇవ్వలేకపోయానని రకరకాలుగా మాట్లాడుతున్నాడన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోయాడు కాబట్టే ఆయన మాటల్లో తడబాటు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.రెండేళ్ల క్రితం జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రకటనకు, నిన్న చంద్రబాబు విడుదల చేసిన ప్రకటనకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. చంద్రబాబు ప్రకటనలో ఎక్కడా స్పష్టత లేదు తాను చేసిన అభివృద్ధిని చెప్పుకోలేక, చేయబోయే పనులపై నమ్మకం కలిగించలేక చంద్రబాబు సతమతమవుతమయ్యాడన్నారు.తాను చేసిన మోసాన్ని ప్రజలు గ్రహించారనే భయం చంద్రబాబులో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగన్ మోహన్ రెడ్డి పిలుపునకు ప్రజలు ఏ విధంగా స్వచ్ఛందంగా వస్తున్నారో, చంద్రబాబు పథకాల ప్రచార సభల నుండి ప్రజలు ఆయన ప్రసంగం వినకుండానే మధ్యలోనే ఎలా లేచి వెళ్లిపోతున్నారో అందరూ గమనిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం పూర్తిగా సన్నగిల్లిందన్నారు. అందుకే చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర విరక్తి, వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. చంద్రబాబు పాలనలో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైందన్నారు. పొదలకూరు మండలంలోని మహమ్మదాపురం, సూరాయపాలెం, తదితర గ్రామాల్లో పర్యటిస్తుంటే రైతులు తమ గోడు వెళ్ళబోసుకుంటు న్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది,రెండో పంటకు రైతులకు అవసరమైన యూరియా దొరకక నారు కయ్యలు తొక్కించేశామని రైతులు చెబుతున్నారన్నారు.యాప్' పేరుతో కౌల రైతులను ముంచుతున్నారు, ప్రస్తుత ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూరియా పంపిణీ యాప్ విధానం వల్ల రైతులు, ముఖ్యంగా కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ."కౌలు రైతులు యాప్‌లో వివరాలు నమోదు చేసుకుంటే, భూమి అసలు యజమానికి ఓటీపీ వెళ్తోంది. ఆ యజమాని అమెరికాలోనో, మరెక్కడో ఉంటున్నాడు. అక్కడ రాత్రి అయితే ఇక్కడ పగలు, ఇక్కడ పగలైతే అక్కడ రాత్రి అవుతోంది. ఆ ఓటీపీలు ఎప్పుడు రావాలి? వీరు ఎప్పుడు యూరియా పొందాలి? ఇదంతా రైతులను చంద్రబాబు ప్రభుత్వం అవస్థల పాలు చేయడమేనని తెలిపారు.పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఈ-క్రాప్, యాప్ నిబంధనల సాకుతో అర్హులైన రైతులకు కూడా యూరియా అందకుండా చేస్తున్నారన్నారు.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతు భరోసా కేంద్రాల ద్వారా నేరుగా గ్రామాలకే, రైతుల గడప వద్దకే యూరియా అందించే పద్ధతిని ప్రవేశపెట్టారన్నారు.అంతకుముందు రైతులు తమ చెప్పులు క్యూలో ఉంచి పడగాపులు కాచి ఎండనక వాననక అనేక అవస్థలు పడుతుంటే జగన్ హయాంలో ఆ పరిస్థితిని పూర్తిగా మార్చామని తెలిపారు.మా ఐదేళ్ల పాలనలో ఎక్కడైనా, ఎప్పుడైనా యూరియా అందలేదని రైతులు రోడ్డెక్కిన సందర్భం ఒక్కటైనా ఉందా? అని అడిగారు.ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి మారిపోయింది ,నాట్లు వేసిన ప్రతి రైతుకూ యూరియా కావాల్సిన పరిస్థితి వస్తే, మార్కెట్లో యూరియా దొరక్క రైతులు రోడ్లెక్కి ధర్నాలు, దీక్షలు చేయాల్సి రావడం సిగ్గుచేటన్నారు.మేము డిమాండ్ చేస్తున్నాం, పంట వేసుకున్న ప్రతి ఒక్క రైతుకూ, అదును మీరకుండా వెంటనే యూరియా అందించాలి.రెండు బస్తాలా, మూడు బస్తాలా అని కాకుండా రైతులకు ఎంత అవసరమైతే అంత యూరియాను వెంటనే పంపిణీ చేయాలన్నారు.జిల్లా అధికారులు, కలెక్టర్ గారు వెంటనే స్పందించి రైతులకు యూరియా అందేలా చర్యలు చేపట్టాలి, లేని పక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరుపున రైతుల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు.రైతుల సమస్యల పట్ల,ఈ ప్రాంత అభివృద్ధి పట్ల సోమిరెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు.సోమిరెడ్డి బహిరంగ చర్చకు సిద్ధమని పిలిచాడు, మేము సిద్ధమని ప్రకటిస్తే తోక ముడిచి పారిపోయాడన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో ,ఏ గ్రామంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా మేము చేసిన అభివృద్ధిపైన , అవినీతిపైన, సోమిరెడ్డి అభివృద్ధి మీద అవినీతి మీద, బహిరంగ చర్చకు వచ్చే దమ్ముంటే,మేము ఇప్పటికీ సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు."నా హయాంలో ఎంతో నాణ్యంగా రోడ్లు వేయిస్తే, ఈరోజు విరువూరు దగ్గర నుండి వస్తుంటే ఆ రోడ్లన్నీ గుంతలమయంగా మారాయి. దానికి కారణం రాత్రి, పగలు తేడా లేకుండా దొంగతనంగా ఇసుకను తరలించడానికి వాడుతున్న భారీ లారీలే."అని తెలిపారు.ప్రకృతి సహజ సంపదైన ఇసుకను విచ్చలవిడిగా కొల్లగొడుతున్నారు, సోమిరెడ్డికి ధైర్యముంటే ఇసుక రీచ్‌ల దగ్గరకు వచ్చి, అక్కడి దారుణమైన పరిస్థితులను మా నాయకులు, కార్యకర్తలు చూపిస్తారన్నారు.ఇసుక దోపిడీ ఏ విధంగా జరిగిందనేది ప్రజలకు వివరించడమే కాకుండా, దీనిపై ఖచ్చితంగా విచారణ జరిపిస్తాం, బాధ్యులను శిక్షిస్తాం, వీటన్నిటిపై విజిలెన్స్, ఏసీబీ విచారణ తప్పదన్నారు.అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు,తప్పు చేసిన అధికారులు,విజిలెన్స్, ఏసీబీ అధికారుల ముందు లెక్కలు చెప్పక తప్పదన్నారు.అభివృద్ధి చేయలేని వారు,చేతకాని వారు కేవలం మాటలు చెప్పడం కాదు చేతల్లో చూపించాలి మేము అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక సమాధానాలు దాటవేస్తున్నారన్నారు.అభివృద్ధిపై మాట్లాడకుండా, ఏదో మాట్లాడేసి 'తోకముడిచి పారిపోదాం' అనే ధోరణి కరెక్ట్ కాదన్నారు.నియోజకవర్గంలో కానీ, జిల్లాలో కానీ, రాష్ట్రంలో కానీ ఏదైనా అభివృద్ధి జరిగింది అంటే అది కేవలం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వంలో ఎక్కడా కూడా ఎలాంటి అభివృద్ధి జరిగిన సందర్భం లేవన్నారు. చంద్రబాబు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమాలను జయప్రదం చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు మరియు ప్రజలకు పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# హైడ్రా కమిషనర్‌కు హైకోర్టు షాక్

**రూ.50 వేల జరిమానా**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు రూ.50 వేల జరిమానా**

**కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు హైకోర్టు ఆగ్రహం**

**యూసఫ్‌గూడ భూవివాదంలో యథాతథస్థితి ఉల్లంఘన**

**జరిమానా చెల్లించాకే కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం**



భూవివాదానికి సంబంధించిన కేసులో కోర్టు ఉత్తర్వులను ధిక్కరించినందుకు 'హైడ్రా' కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయనకు రూ.50 వేల జరిమానా విధిస్తూ జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ శుక్రవారం కీలక ఉత్తర్వులు జారీ చేశారు. కోర్టు ధిక్కరణ కింద ఈ చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ మండలం, యూసఫ్‌గూడ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 45లో ఉన్న రెండెకరాల భూవివాదంపై మహ్మద్ షఫాహతుల్లా హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో న్యాయస్థానం యథాతథస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని గతంలో ఆదేశాలు ఇచ్చింది. అయితే, ఈ ఆదేశాలను ఉల్లంఘించి అధికారులు ప్రహరీ గోడ కూల్చివేసి, కంచె ఏర్పాటు చేశారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ పిటిషన్‌పై తాజాగా జరిగిన విచారణలో, కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడానికి చివరి అవకాశం ఇచ్చినా 'హైడ్రా' స్పందించకపోవడంపై జస్టిస్ శ్రవణ్‌కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్టేటస్ కోను ఉల్లంఘించడాన్ని తప్పుబడుతూ కమిషనర్‌కు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని చీఫ్ జస్టిస్ రిలీఫ్ ఫండ్‌కు చెల్లించాలని, ఆ తర్వాతే కేసులో కౌంటర్ అఫిడవిట్‌ను స్వీకరించాలని రిజిస్ట్రీకి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన


**పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక**

**తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలకు అవకాశం**

**నల్గొండలో రికార్డుస్థాయి వర్షపాతం.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు**

**ఒకే సమయంలో వర్షాలు, తీవ్ర వడగాల్పులతో రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి**

**అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు అధికారుల హెచ్చరిక**



తెలంగాణలో వాతావరణం విచిత్రంగా మారింది. ఒకవైపు నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు తీవ్రమైన వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాబోయే రెండు రోజుల పాటు (శని, ఆదివారాలు) రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాబోయే 48 గంటలు అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు.గడిచిన 24 గంటల్లో నల్గొండ జిల్లావ్యాప్తంగా రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదైంది. జిల్లాలోని పెద్దవూర మండలం పులిచెర్లలో అత్యధికంగా 11.2 సెం.మీ.ల వర్షం కురవగా, పలు మండలాల్లో చెరువులను తలపించేలా నీరు చేరింది. మరోవైపు శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నగరాన్ని భారీ వర్షం ముంచెత్తింది. చందానగర్, మియాపూర్, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట, జూబ్లీహిల్స్, కోఠి వంటి అనేక ప్రాంతాల్లో ఈదురుగాలులతో కురిసిన వానకు ప్రధాన రహదారులు జలమయమయ్యాయి. దీంతో కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జీహెచ్‌ఎంసీ డిజాస్టర్ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

**ఓవైపు భారీ వర్షాలు.. మరోవైపు భగ్గుమంటున్న ఎండలు!**

ఒకవైపు వర్షాలు ఊరటనిస్తున్నా, మరోవైపు ఎండల తీవ్రత ఏమాత్రం తగ్గడం లేదు. శుక్రవారం రాష్ట్రంలోని 16 జిల్లాల పరిధిలోని 63 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచాయి. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్‌లో రాష్ట్రంలోనే అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. మరో 22 జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు పైగానే కొనసాగాయి. రుతుపవనాల రాకతో వాతావరణం చల్లబడుతుందని ఆశించిన ప్రజలకు, ఒకేసారి వర్షాలు, వడగాల్పులు, ఉక్కపోత అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షం పడే సమయంలో చెట్ల కింద, విద్యుత్ స్తంభాల వద్ద నిలబడరాదని అధికారులు సూచించారు.

# రాజధాని నిర్మాణ వ్యయాలపై జగన్‌కు మంత్రి నారాయణ ఘాటు కౌంటర్



అమరావతిలో నిర్మిస్తున్న హ్యాపీనెస్ హోమ్స్ నిర్మాణ వ్యయం కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల కంటే తక్కువగా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారాయణ స్పష్టం చేశారు. శనివారం అమరావతిలో పర్యటించిన ఆయన కొండవీటి వాగు, పాలవాగుపై జరుగుతున్న వంతెన నిర్మాణ పనులను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ అమరావతిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్న మంత్రి... ఆయన వ్యాఖ్యలు కౌంటర్ ఇచ్చారు.గెజిటెడ్ అధికారుల నివాసాల టెండర్ రూ.1,003 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,684 చొప్పున కేటాయించబడిందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వ రెసిడెన్షియల్ కాంప్లెక్స్ టెండర్ రూ.1,234 కోట్లకు, చదరపు అడుగుకు రూ.3,945 చొప్పున అమలవుతోందని వివరించారు.అమరావతి అభివృద్ధిలో భాగంగా సీఆర్డీఏ మొత్తం 69 వంతెనలను నిర్మిస్తోందని మంత్రి వెల్లడించారు. ఇందులో ప్రధాన వాగులపై 43 వంతెనలు, ల్యాండ్ పూలింగ్ స్కీమ్ లేఅవుట్లలో మరో 26 వంతెనలు ఉన్నాయని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా వంతెన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను మంత్రి నారాయణ ఆదేశించారు. వంతెనల సమీపంలో పేరుకుపోయిన మట్టి, తాత్కాలిక కట్టలు, ఇతర అడ్డంకులను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. కొండవీటి వాగు, పాలవాగు, గ్రావిటీ కాలువల పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవసరమైతే అదనపు జేసీబీలను వినియోగించి పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.వచ్చే ఏడాదిలోగా 69 వంతెనల్లో అధిక భాగం పూర్తవుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతి అభివృద్ధి పనులపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని ప్రతిపక్ష నేతలకు సూచించిన ఆయన, ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రక్తదాన ప్రాముఖ్యత.. రక్తదాతలు – ప్రాణ దాతలు.!

ఈరోజు "ప్రపంచ రక్త దాతల దినోత్సవం . ప్రపంచవ్యాప్తంగా జూన్ 14న 'ప్రపంచ రక్త దాతల దినోత్సవం' జరుపుకుంటారు. రక్తదానం చేసేందుకు ప్రజల్ని చైతన్యపరచడంతోపాటు రక్తదానం చేసే విషయంలో ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానం.

### రక్తదానం అనేది ఓ మహోన్నత దానం

సరైన సమయంలో రక్తం అందక ఎంతోమంది విగతజీవులుగా మారుతున్నారు. సరైన సమయంలో రక్తం లభించక పోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఈ కీలక విషయాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, రక్తదానంపై అవగాహన పెంచే లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవ దినోత్సవాన్ని 2004లో ప్రారంభించారు. ఆ తర్వాత 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి, ప్రతి సంవత్సరం జూన్ 14న ఈ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ తేదీకి ఒక ప్రత్యేకత ఉంది ఆధునిక రక్త మార్పిడికి పితామహుడిగా పేరుపొందిన శాస్త్రవేత్త, వైద్యుడు కార్ల్ ల్యాండ్‌నెర్ జన్మదినం కూడా జూన్ 14 కావడం విశేషం.

### రక్తదానం - ఎంతో అవసరం

### రక్తదానం ద్వారా ఎంతో మందికి పునర్జన్మ ప్రసాదించవచు జూన్ 14 రక్తదాతల త్యాగాన్ని గౌరవించే రోజు

రక్తదానం ...ప్రాణ దానం లాంటిది. రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. 'అమ్మకం' అనకుండా 'దానం' అని ఎందుకు అన్నారంటే ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న నైతిక విలువల ప్రకారం ఒకరి శరీరంలో ఉన్న అవయవాలని (ఉ. కంటి పొర ) మరొకరి అవసరానికి వాడ దలుచుకున్నప్పుడు వాటిని దాత స్వచ్ఛందంగా ఇవ్వాలే తప్ప వ్యాపార దృష్టితో అమ్మకూడదు. కనుక ప్రపంచంలో చాల మంది రక్తాన్ని దానం చేస్తారు. చేసిన దానం సవ్యంగా వెచ్చించబడుతోందా, దుర్వినియోగం పాలవుతోందా అనే అనుమానం ఉండటం సహజం. దుర్వినియోగం అంటే మనం దానం చేసిన రక్తాన్ని కుళ్ళబెట్టి పారెయ్యడమయినా కావచ్చు లేదా నల్ల బజారులో అమ్మకానికి పెట్టినా పెట్టొచ్చు.ఒకరి రక్తం మరొకరికి ఎక్కించవలసిన అత్యవసర పరిస్థితి ఎప్పుడు కలుగుతుంది.ఎప్పుడయినా సరే ఒక లీటరు రక్తంలో 100 గ్రాముల కంటే ఎక్కువ రక్త చందురం ఉంటే ఆ వ్యక్తికి రక్తం ఎక్కించవలసిన పని లేదు. ఎవరి రక్తంలో అయినా సరే లీటరు ఒక్కంటికి 60 గ్రాముల కంటే తక్కువ రక్తచందురం ఉంటే అది రక్తం ఎక్కించవలసిన పరిస్థితి. అంతే కాని ఆపరేషను చేసినప్పుడల్లా రక్తం ఎక్కించవలసిన పని లేదు.ప్రమాదాలలో దెబ్బలు తగిలి రక్తం బాగా పోయినప్పుడు సర్వసాధారణంగా ఆపరేషను చేసి ప్రాణం కాపాడుతారు. ప్రమాదంలో పోయిన రక్తంతో పాటు ఆపరేషనులో కూడా కొంత రక్త స్రావం జరుగుతుంది. ఈ సందర్భంలో మొత్తం నష్టం పది, పన్నెండు యూనిట్లు (ఒక యూనిట్ = అర్ధ లీటరు) దాకా ఉండొచ్చు. మన శరీరంలో ఉండే మొత్తం రక్తమే ... 12 యూనిట్లు ఉంటుంది. ఈ సందర్భంలో రోగి శరీరంలో ఉన్న పాత రక్తం అంతా పోయి కొత్త రక్తం ఎక్కించిన పరిస్థితి రావచ్చు. ఇటువంటి సందర్భంలో ఎన్నో కారణాల వల్ల దానం స్వీకరించినవాడి రక్తం సులభంగా గడ్డకట్టదు. ఇటువంటి క్లిష్టమయిన పరిస్థితులు ఎదురయినప్పుడు రోగి స్వంత రక్తాన్నే ఎంత వీలయితే అంత గొట్టాల ద్వారా పట్టి, కూడగట్టి, శుద్ధి చేసి, తిరిగి వాడతారు.దానం చేసిన రక్తాన్ని అప్పటికప్పుడు, అక్కడికక్కడ వాడుకోవటం కష్టం. కనుక రక్తాన్ని ఏదో ఒక విధంగా నిల్వ చెయ్యాలి. రక్తాన్ని యధాతథంగా నిల్వ చెయ్యటం శ్రేయస్కరం కాదు; అందుకని రక్తంలో ఉన్న భాగాలని విడగొట్టి ఏ భాగానికా భాగాన్ని విడివిడిగా నిల్వ చేస్తారు. ఉదాహరణకి ఎర్ర కణాలని విడగొట్టి బీరువాలో నిల్వ చేస్తే 42 రోజులపాటు పాడు కాకుండా ఉంటాయి. అవే ఎర్ర కణాలని చల్లబరచి, గడ్డకట్టిస్తే 10 సంవత్సరాలు నిల్వ ఉంటాయి. రసిని చల్లబరచి, గడ్డకట్టిస్తే ఒక సంవత్సరం పాటు నిల్వ ఉంటుంది. కాని పళ్ళెరాలు అయిదు రోజులు దాటి నిల్వ ఉండటం లేదు. నిల్వ చేసే విధానాల మీద ప్రయోగాలు జరుగుతూ ఉండగా రక్తం చేసే ఉపకారాన్ని రసి ఒక్కటీ చెయ్యగలదని కనిపెట్టేరు. కనుక రసిని నిల్వ చేసి రవాణా చేసే పద్ధతులు కనిబెట్టేరు. రసి మీద అంశిక ప్రయోగించి కారణాంశం–1 అనే గుండని విడదీశారు. దీనినే ఫైబ్రినోజెన్ అని ఇంగ్లీషులోనూ 'తాంతవజని' అని తెలుగు లోనూ అంటారు. అటు తరువాత కారణాంశం – 2, కారణాంశం–3 అనే మరొక రెండు పదార్థాలని విడదీశారు. ఈ రెండు కారణాంశాలలో ముఖ్యంగా ఉండే పదార్థాల పేరు గ్లాబ్యులిన్లు ... శరీరం రోగ గ్రస్తం కాకుండా కాపాడటంలో ఈ గ్లాబ్యులిన్లు ప్రముఖ పాత్ర వహిస్తాయి. పాల సముద్రాన్ని మథించినట్లు ఈ రసిని ఇంకా మథిస్తే కారణాంశం–4 వస్తుంది. దీనికే మరొక పేరు కోలెస్టరాల్ ముడి చమురుని అంశిక శ్వేదనం చేసినప్పుడు ఆఖరున తారు లభించినట్లు, రసిని ఇంకా మథిస్తే వచ్చే అయిదవ కారణాంశం పేరు ఆల్బ్యుమిన్.దీనిని గుండ రూపంలో వెలికి తీసి నిల్వ చెయ్య వచ్చు. ఇంకా కారణాంశాలు ఉన్నాయి. కాని వాటి ప్రస్తావన ప్రస్తుతం అప్రస్తుతం.ఇలా రక్తం లోని భాగాలని వీడదీసి నిల్వ చెయ్యటంలో కొన్ని లాభాలు ఉన్నాయి. సాధారణంగా రక్తాన్ని ఎక్కించవలసిన ఏ సందర్భం లోనూ కూడా పక్కా రక్తం అవసరం ఎప్పుడో కాని రాదు. ఒకొక్క పరిస్థితిలో ఒకొక్క కారణాంశం అవసరం ఉంటుంది. అప్పుడు అదొక్కటే వాడి విలువైన రక్తాన్ని పొదుపుగా వాడుకోవచ్చు. అంతే కాకుండా పైన చెప్పిన కారణాంశాలన్నీ కూడా గుండ రూపంలో ఉంటాయి.రక్తం.. శరీరానికి ఇంధనంలాంటిది. జీవన విధానం, పౌష్టికాహార లోపం, వ్యాధి నిరోధక శక్తి మందగించడం, ప్రమాదాల్లో గాయపడి రక్తస్రావం ఏర్పడినప్పుడు రక్తం కొరత ఏర్పడుతున్నది. రోడ్డు ప్రమాదాలు, క్యాన్సర్ చికిత్సలు, తలసేమియా చికిత్స, ప్రసవ సమయం.. లాంటి ఎమర్జన్సీ సమయంలో రక్తం అవసరం. రక్తదానం చేసేవాళ్లు ఉంటేనే అత్యవసర పరిస్థితుల్లో ఇంకొకరి ప్రాణం కాపాడొచ్చు.1901లో ఆస్ట్రేలియాకు చెందిన కార్ల్ లాండ్ స్టీనర్ మొదటిసారిగా రక్తాన్ని వర్గీకరించారు.ఆయన జయంతి నాడు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. తొలిసారి 2004లో 'రక్తదాతల దినోత్సవాన్ని' అన్ని దేశాల్లో నిర్వహించారు.దేశ వ్యాప్తంగా ఏటా 4 కోట్ల యూనిట్ల రక్తం అవసరమవుతుండగా, 40 లక్షల యూనిట్లు మాత్రమే దొరుకుతుంది. దేశ జనాభాలో 50 శాతం మంది రక్తదానం చేయడానికి అర్హులే. అయితే ప్రతి వెయ్యి మందిలో నలుగురే రక్తదానం చేస్తున్నారని అంచనా. దీంతో 70 శా తం మంది రక్తం దొరకక చనిపోతున్నారు. చాలామందికి రక్తదానంపై సరైన అవగాహన లేదు. రక్తదానం చేస్తే నీరసించిపోతామని, బలహీనపడిపోతామనే భయంతో రక్తం దానం చేయడానికి వెనకడుగు వేస్తున్నారు.మనం రక్తం ఇచ్చినప్పుడు 'దానం' చేస్తాం. ఆసుపత్రి వారు మనకి రక్తం ఎక్కించినప్పుడు డబ్బు వసూలు చేస్తారు. కనుక ఇది ఒక రకమైన 'ధర్మ వ్యాపారం. 2008 లో ముడి చమురు వెల పీపా ఒక్కంటికి 120 అమెరికా డాలర్లు. అదే పీపాడు రక్తం బజారులో కొంటే సునాయాసంగా ₹20,000 పైనే పలుకుతుంది. ముడి చమురుని అంశిక స్వేదనం చేసి పెట్రోలు, కిరసనాయిలు, వగైరాలుగా చేసి చిల్లరగా అమ్మితే పీపాకి ఓ ₹500 రావచ్చు. అదే విధంగా రసిని విడి విడి కారణాంశాలుగా విడగొట్టి అమ్మితే పీపాకి ₹70,000 పైనే వస్తుంది. సాలుకి సగటున 20 మిలియను గేలన్ల రక్తాన్ని పోగు చేసి వ్యాపారంలో తిప్పుతున్నారు. ఈ రక్తం బజారు వెల ₹20,000,000,000. ఇంత డబ్బుతో వ్యవహారం అయినప్పుడు అత్యాసకి అవకాశాలు పుడతాయి. ఇలాంటి సందర్భాలలోనే రక్తపు సరఫరా రోగగ్రస్తమయిన రక్తంతో కల్తీ అయే ప్రమాదం ఉంది. కనుక ఒకరి రక్తం మరొకరికి ఎక్కించేటప్పుడు అప్రమత్తతతో ఉండకపోతే కామెర్లు, ఎయిడ్స్ వంటి రోగాలు సంక్రమించే సావకాశం ఉంది.ఈ ప్రమాదాల నుండి తప్పించుకుందుకి ఎవరి రక్తం వారే, ఎవరికి వారే' దానం చేసుకుని 'బేంకు' లో దాచుకుంటారు. ఉత్తరోత్తర్యా వచ్చే అవసరం వెంబడి వాడుకుంటారు. ఇది ఒక కొత్త ధోరణి!ఆరోగ్యంగా ఉన్న 18 నుంచి 60 ఏళ్లలోపు రక్తదానం చేయడానికి అర్హులు. ఒక వ్యక్తి తన జీవితకాలంలో దాదాపు 168సార్లు రక్తదానం చేయ్యొచ్చు. చెడు అలవాట్లు ఉన్నవారు, హెపటైటిస్ బీ, సీ, హెచ్ఐవీ, రక్తపోటు అధికంగా ఉన్నవారు రక్తం దానం చేయడానికి అనర్హులు. ఒకసారి రక్తం ఇచ్చిన తర్వాత మహిళలైతే ఆరు నెలలు, పురుషులు మూడు నెలల తర్వాత మళ్లీ రక్తం ఇవ్వొచ్చు. ఒకసారి రక్తదానం చేస్తే.. ముగ్గురుకి ప్రాణందానం చేయవచ్చు.

### రక్తదానం వల్ల కలిగే లాభాలు

### రక్తం ఉత్పత్తి అయ్యి గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.

### శరీరంలో ఐరన్ స్థాయిలు అదుపులో ఉంటాయి.

### మరొకరి ప్రాణాన్ని కాపాడామనే అపారమైన మానసిక తృప్తి.

రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. అయితే రక్తదాతలు ఎవరైనా రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడవచ్చు. 18 సంవత్సరాలు నుండి 55ఏళ్ల లోపు ఉన్నవారు రక్తదానానికి అర్హులు. కనీసం రక్తదాతల శరీర బరువు 50 కిలోలు ఉండాలి. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో బాధితుల శరీరంలో తగినంతగా రక్తం లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని గ్రహీత అని, ఇచ్చే వ్యక్తిని దాత అని అంటారు. 'ఓ' గ్రూప్రోక్తం కలిగిన వారిని విశ్వదాత అని, 'ఏబీ'. గ్రూపుల రక్తం కలిగినవారిని విశ్వగ్రహీత అని అంటారు.రక్తదానం చేస్తే బలహీనపడి, నీరసించిపోతారు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత ఎటువంటి బలహీనత సంభవించదు. ఎప్పటిలా ఆరోగ్యంగా ఉంటారు.శ్రమతో కూడిన కష్టమైన పనులు చేసుకునేవారు ఇంతకుముందులా పనిచేసుకోలేరు ఒక అపోహ ఉంది కానీ రక్తదానం తర్వాత యధావిధిగా అన్నిరకాల శ్రమతో కూడిన పనులు చక్కగా చేసుకోవచ్చు.రక్తదానం చేసే సమయంలో విపరీతమైన నొప్పి ఉంటుంది అని ఒక అపోహ ఉంది కానీ రక్తదానం సమయంలో ప్రత్యేకమైన సూది గుచ్చేటప్పుడు కలిగే చిన్నపాటి నొప్పి తప్పించి ఎటువంటి తీవ్రమైన నొప్పి ఉండదు.రక్తదానం వల్ల ఎయిడ్స్ సంక్రమించవచ్చు అని ఒక అపోహ ఉంది. వాస్తవానికి రక్తదానం పూర్తి శాస్త్రీయమైన, సురక్షితమైన పద్ధతులలో ఏ రకమైన వ్యాధి క్రిములు సోకే అవకాశంలేని విధంగా జరుగుతుంది.



డా. ఎమ్. సుభాష్ చంద్ర, M.B.B.S

### రక్తదానానికి యాప్..

రక్తదానం చేయడానికి ఆసక్తి ఉన్నవారికోసం జాతీయ ఆరోగ్య మిషన్ ఓ ప్రత్యేక యాప్ను సిద్ధం చేసింది. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండేలా ఈ–రక్తకోష్ యాప్ను ప్రవేశపెట్టింది. రక్తదానం చేయడానికి ఇంట్రస్ట్ ఉన్నవారు ఈ యాప్లో తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు.

**డా"ఎమ్.సుభాష్ చంద్ర ఎంబిబిఎస్**

## పేరులో పాకిస్తాన్ రుచిలో హిందూస్తాన్ కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా

భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. కరాచీ హల్వాకు భారతదేశంతో ఎలాంటి సంబంధం ఉందో తెలుసుకుందాం. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా. ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు.



### కరాచీ హల్వా అంటే ఏమిటి?

కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు.

### దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ ను ఒక్కసారైనా చూడాల్సిందే

భారతదేశంతో కరాచీ హల్వాకు ఎటువంటి సంబంధం అంటే కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం.

### కరాచీ హల్వా గురించి ఆసక్తికరమైన విషయాలు

పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు. కరాచీ హల్వా ఆకృతి: కరాచీ హల్వా ఇతర హల్వాల కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఈ హల్వా ఆకృతి జెల్లీ లాంటిది. పారదర్శకంగా ఉంటుంది. అదే సమయంలో దీనిని చదరపు ఆకారంలో కట్ చేస్తారు.

## వేసవి నుంచి ఉపశమనం కోసం దక్షిణ భారత దేశంలోని ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. ఈ రోజు దక్షిణ భారతదేశంలోని 5 బడ్జెట్ ఫ్రెండ్లీ హిల్ స్టేషన్ల గురించి తెలుసుకుందాం వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం.. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి. వేసవిలో పర్యటించడానికి అనుకూలమైన 5 ఉత్తమ ప్రదేశాల గురించి తెలుసుకుందాం..మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

**మున్నార్:** దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

**ఊటీ :** ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, సరస్సు, దొడ్డబెట్ట శిఖరం

**కూర్గ్:** ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

**పొన్ముడి:** పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

**కున్నూర్:** ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

## మీకూ రాత్రిళ్లు పదేపదే మెలకువ వస్తుందా ఈ అలవాటు ఎంత డేంజరో తెలుసా



ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం వల్ల.. మన ఆరోగ్యానికి రాత్రి నిద్ర చాలా ముఖ్యం. మంచి నిద్ర మనల్ని రోజంతా ఉత్సాహంగా ఉంచుతుంది. కానీ ఇటీవలి కాలంలో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. రాత్రిపూట తగినంత నిద్ర లేకపోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. కొంతమంది ఉదయం వరకు హాయిగా నిద్రపోతుంటారు. కానీ మరికొందరు రాత్రి నిద్రలో పదే పదే మేల్కొంటారు. అంతే కాకుండా నిద్రలో విశ్రాంతి లేకపోవడం కూడా ఒక సాధారణ సమస్యగా మారింది. ఇలాంటి కారణాల వల్ల శరీరానికి అవసరమైన నిద్ర లభించదు. ఇవన్నీ మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. రాత్రి సరిగ్గా నిద్రపోకపోవడానికి ఈ కింది అలవాట్లే కారణమని నిపుణులు అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. మన శరీరానికి మంచి ఆహారం, వ్యాయామంతో పాటు, మంచి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర కారణంగానే మంచి ఆరోగ్యం సాధ్యమవుతుంది. మన మెదడు సరిగ్గా పనిచేయడానికి నిద్ర కూడా అవసరం. మీరు సరిగ్గా నిద్రపోకపోతే అది మీ శరీరం, మనస్సుపై ప్రభావం చూపుతుంది. ఈ రకమైన అభ్యాసం అనేక రకాల వ్యాధులకు దారితీస్తుంది. వీటిలో గుండె జబ్బులు, ఊబకాయం, మధుమేహం, మూత్రపిండాల వ్యాధి, మెదడు సంబంధిత వ్యాధులు, అలాగే అల్జీమర్స్, చిత్తవైకల్యం, ఆందోళన, నిరాశ వంటి తీవ్రమైన సమస్యలు ఉన్నాయి. వీటన్నింటినీ నివారించడానికి రాత్రిపూట నిద్రపోవడం చాలా అవసరం.

### సరిగ్గా నిద్రపోకపోవడానికి ప్రధాన కారణాలు

రాత్రిపూట సరిగ్గా నిద్రపోకపోవడానికి నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయి. మొదటి కారణం టీవీ, మొబైల్ లేదా ల్యాప్‌టాప్ ఎక్కువగా చూడటం, రెండవది మొబైల్ వాడటం లేదా రాత్రి పొద్దుపోయే వరకు ల్యాప్‌టాప్‌లలో పనిచేయడం. మూడవది పడుకునే ముందు నీరు లేదా ఇతర ద్రవాలు తాగడం వల్ల కూడా నిద్రకు అంతరాయం కలుగుతుంది. ఈ రకమైన అలవాట్ల వల్ల, మీరు రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్ళవలసి వస్తుంది. ఇలాంటి సదర్భంలో బాగా నిద్ర పట్టదు. అదనంగా రాత్రిపూట ఎక్కువగా తినడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. నాల్గవది శరీరంలో విటమిన్ డి లేకపోవడం. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోకపోవడం కూడా మంచి నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. ఇంకా నిద్రలేమి, స్లీప్ అప్నియా, రెస్ట్‌లెస్ లెగ్ సిండ్రోమ్ వంటి నిద్ర సంబంధిత పరిస్థితులు కూడా నిద్రలేమికి ముఖ్యమైన కారణాలు.

### ఇంటర్ పాఠ్యపుస్తకాలు మారుతున్నాయ్.. కొత్త సిలబస్ ఇదే!

### రాత్రి బాగా నిద్రపోవాలంటే ఏం చేయాలి?

మీకు ఏవైనా నిద్ర సంబంధిత రుగ్మతలు ఉంటే కొన్ని విషయాలపై శ్రద్ధ వహించాలి. పడుకునే గంట ముందు మీ మొబైల్, ల్యాప్‌టాప్‌ను దూరంగా ఉంచాలి. రాత్రిపూట ఎక్కువగా తినడం మానుకోవాలి. పడుకునే ముందు నీరు లేదా ద్రవ ఆహారం తీసుకోవడం మానుకోవాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, మేల్కొనే అలవాటును పొందడానికి ప్రయత్నించాలి. మీ దినచర్యలో వ్యాయామాన్ని చేర్చుకోవడం మర్చిపోకూడదు. సాయంత్రం 4 గంటల తర్వాత టీ, కాఫీలకు వీడ్కోలు చెప్పాలి. ఈ చిట్కాలను సరిగ్గా పాటిస్తే బాగా నిద్ర వస్తుంది.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారం కోసం మాత్రమే. మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ వైద్యుడిని సంప్రదించడం మర్చిపోవద్దు.

# దూసుకెళ్లిన స్పేస్‌ఎక్స్ షేర్లు

### ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించిన ఎలాన్ మస్క్

### సరికొత్త రికార్డు సృష్టించిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్

### ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా నిలిచిన ప్రపంచ కుబేరుడు



ప్రముఖ దిగ్గజ వ్యాపారవేత్త, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సరికొత్త రికార్డు సృష్టించారు. ఎలాన్ మస్క్ స్పేస్‌ఎక్స్ షేర్లు 23 శాతం ఎగబాకడంతో ఆయన ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా అవతరించారు. ఫోర్బ్స్ ప్రకారం మస్క్ నికర ఆస్తి విలువ ఇప్పుడు 1.1 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేసింది. వాల్‌స్ట్రీట్ చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓగా స్పేస్‌ఎక్స్ షేర్లు నిలవడంతో ఎలాన్ మస్క్ ఈ రికార్డును నెలకొల్పారు.సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారులు ఒక్కో షేరుకు 135 డాలర్ల ఐపీఓ ధర వద్ద 555.6 మిలియన్ల స్పేస్‌ఎక్స్ షేర్లను కొనుగోలు చేశారు. ఈ ఆఫరింగ్ ద్వారా సుమారు 75 బిలియన్ డాలర్లు సమకూరాయి. ఇది 2019లో సౌదీ అరామ్కో నెలకొల్పిన మునుపటి ఐపీఓ రికార్డును అధిగమించింది. అంతకుముందు దక్షిణ టెక్సాస్‌లోని స్పేస్‌ఎక్స్ కేంద్రమైన స్టార్‌బేస్ నుంచి జరిగిన ఒక లాంఛనప్రాయ నాస్‌డాక్ గంట మోగించే కార్యక్రమంలో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ పాల్గొన్నారు. అక్కడే కంపెనీ షేర్లు 'ఎస్‌పేస్‌ఎక్స్' అనే టిక్కర్ సింబల్ కింద ట్రేడింగ్ ప్రారంభించాయి. కాగా, స్పేస్‌ఎక్స్ గణనీయమైన నష్టాలను నివేదించినప్పటికీ, కంపెనీ విలువ విపరీతంగా పెరగడంతో మస్క్ ట్రిలియన్ డాలర్ల మార్కును దాటుతారని విశ్లేషకులు ముందుగానే అంచనా వేశారు.అంతరిక్షంలో ఉపగ్రహాలు, డేటా సెంటర్లను మోహరించడం, చివరికి అంగారక గ్రహంపై మానవ నివాసాన్ని ఏర్పాటు చేయడం వంటి తమ దీర్ఘకాలిక ప్రణాళికల కోసం నిధులు సమీకరించేందుకే స్పేస్‌ఎక్స్ పబ్లిక్‌గా మారుతోందని ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చెప్పారు. మానవ జీవితాన్ని బహుళ గ్రహాలకు విస్తరించడమే స్పేస్‌ఎక్స్ లక్ష్యమని అన్నారు. కేవలం కొద్దిమంది వ్యోమగాములు మాత్రమే కాదు, అందర్నీ చంద్రుడిపైకి, అంగారక గ్రహంపైకి తీసుకెళ్లాలని స్పేస్‌ఎక్స్ కోరుకుంటోందని వెల్లడించారు.పది లక్షల మందితో అంగారక గ్రహ కాలనీని ఏర్పాటు చేయాలనే మస్క్ ప్రణాళికలతో పాటు, అంతరిక్షంలో నివాసాలు ఏర్పాటు, కక్ష్యలో తిరిగే డేటా సెంటర్లను ప్రారంభించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఆంత్రోపిక్, ఓపెన్‌ఏఐ వంటి కంపెనీలతో పోటీ పడటం వంటి లక్ష్యాలను స్పేస్‌ఎక్స్ పెట్టుకుంది. అయితే ఈ లక్ష్యాలను సాధించడానికి స్పేఎస్‌ఎక్స్‌కు గణనీయమైన నిధులు అవసరమవుతాయి. 2025వ సంవత్సరం ప్రారంభం నుంచి 2026 మార్చి 31 మధ్య కాలంలో స్పేస్‌ఎక్స్ 8.7 బిలియన్ డాలర్ల నష్టాలను చవిచూసింది.కాగా, శుక్రవారం స్పేస్‌ఎక్స్ షేరు 150 డాలర్ల వద్ద లిస్టయ్యింది. పబ్లిక్ ఇష్యూ ధర (135 డాలర్లు)తో పోలిస్తే ఇది 11శాతం అధికంగా ఉంది. దీంతో ఈ ఏరోస్పేస్ కంపెనీ విలువ 1.96 లక్షల కోట్ల డాలర్ల (రూ.186 లక్షల కోట్లకు పైగా)కు చేరుకుంది. ఈ కంపెనీ ఐపీఓలో భాగంగా 75 బిలియన్ డాలర్ల విలువైన షేర్లను అమ్మింది. సంస్థాగత మదుపర్లలో 70శాతం మంది ఈ ఐపీఓలో దీర్ఘకాలిక దృక్పథంతోనే పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది.స్పేస్‌ఎక్స్ ఐపీఓ తరువాత ప్రపంచంలోనే మొట్టమొదటి ట్రిలియనీర్‌గా ఎలాన్ మస్క్ అవతరించారు. చరిత్రలోనే అతిపెద్ద ఐపీఓలో ఈ సంస్థ 2 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను సాధించింది. దీంతో ఎన్విడియా, ఆల్ఫాబెట్, యాపిల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్‌ల తర్వాత మార్కెట్ క్యాపిటలైజేషన్ పరంగా యునైటెడ్ స్టేట్స్‌లో ఆరో అతిపెద్ద పబ్లిక్‌గా ట్రేడ్ అయ్యే కంపెనీగా స్పేఎస్‌ఎక్స్ నిలిచింది. కాగా, మస్క్ సంపదలో అధిక భాగం స్పేస్‌ఎక్స్, టెస్లాలోని అతని హోల్డింగ్స్, స్టాక్ ఆప్షన్‌తో ముడిపడి ఉంది.గూగుల్ సహ వ్యవస్థాపకులైన లారీ పేజ్, సెర్గే బ్రిన్, ఒరాకిల్ ఫౌండర్ లారీ ఎల్లిసన్, అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌తో సహా ప్రపంచంలోని అత్యంత సంపన్నులలో చాలా మంది సంయుక్త సంపదను కూడా ఎలాన్ మస్క్ దాటేశారు. మస్క్ వ్యక్తిగత సంపద తైవాన్, ఐర్లాండ్, స్వీడన్, సింగపూర్, దక్షిణాఫ్రికాతో సహా పలు దేశాల స్థూల జాతీయోత్పత్తిని కూడా మించిపోయింది.

# హోమ్ లోన్ తీసుకున్నారా

### ఈ 'సీక్రెట్ ట్రిక్'తో రూ.లక్షల వడ్డీ ఆదా!

### సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు హోమ్ లోన్ సదుపాయం

### అయితే వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు ఈ ట్రిక్ పనికొస్తుందంటున్న నిపుణులు!




సొంత ఇల్లు ఉండాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. చిన్నదో, పెద్దదో రెండు గదుల ఉన్నా చాలని అనుకునేవారు చాలా మందే ఉంటారు. అందుకే ప్రస్తుత రోజుల్లో సొంతింటి కలను నిజం చేసుకునేందుకు మెజార్టీ పీపుల్ హోమ్ లోన్స్ తీసుకుంటున్నారు. అయితే ఇది లాంగ్‌టర్మ్ రుణం కావడం వల్ల అసలు కన్నా వడ్డీ రూపంలోనే భారీ మొత్తాన్ని చెల్లించాల్సి వస్తుందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే వడ్డీ భారాన్ని తగ్గించుకునేందుకు ఈ సీక్రెట్ ట్రిక్ పనికొస్తుందని చెబుతున్నారు. దీని వల్ల రూ.లక్షల వడ్డీని ఆదా చేయొచ్చంటున్నారు. అలాగే రుణ కాలపరిమితినీ తగ్గించుకోవచ్చంటున్నారు. మరి ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.గృహ రుణాలు భారీ వడ్డీ భారాన్ని మిగులుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదంటున్నారు నిపుణులు. ఉదాహరణకు ప్రస్తుత హోమ్‌లోన్‌పై వడ్డీ రేటును 8.5 శాతంగా పరిగణనలోకి తీసుకొని, 20 సంవత్సరాల కాల వ్యవధికి రూ.50 లక్షల రుణం తీసుకున్నారనుకుంటే.. ఆ లోన్‌కు చెల్లించే మొత్తం వడ్డీ సుమారు రూ.54.13 లక్షలు అవుతుందంటున్నారు. అంటే, రూ.50 లక్షల రుణం పూర్తిగా తీరేసరికి మొత్తంగా రూ.1.04 కోట్లను బ్యాంకుకు చెల్లించాల్సి వస్తుందన్నమాట. రుణ చెల్లింపుల ప్రారంభ సంవత్సరాల్లో కట్టే ఈఎంఐలో ఎక్కువ భాగం అసలు కన్నా వడ్డీ చెల్లింపులకే వెళుతుందని చెబుతున్నారు. అంటే అసలు తగ్గే కొద్దీ, దానిపై పడే వడ్డీ క్రమంగా తగ్గుతూ వస్తుందంటున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈఎంఐ స్వల్పంగా పెంచినా, అది నేరుగా అసలు మొత్తాన్ని వేగంగా తగ్గిస్తుందంటున్నారు.మరో ఉదాహరణలో.. 8.5 శాతం వడ్డీ రేటుతో 240 నెలల కాలపరిమితికి రూ.75 లక్షల ఇంటి రుణం తీసుకున్నారనుకుంటే ఈ లోన్‌పై నెలవారీ ఈఎంఐ సుమారు రూ.64,600గా ఉంటుందని చెబుతున్నారు. ఇలా 240 నెలలపాటు క్రమం తప్పకుండా చెల్లిస్తే, మొత్తం రూ.1కోటి 55 లక్షల పైనే ఉంటుంది. ఇందులో అసలు రూ.75 లక్షలు పోగా, మిగిలిన రూ.80లక్షలు కేవలం వడ్డీ రూపంలోనే చెల్లిస్తున్నట్లు లెక్క అని చెబుతున్నారు.ఈ క్రమంలోనే హోమ్ లోన్‌పై వడ్డీ భారాన్ని తగ్గించేందుకు ఓ ట్రిక్ సూచిస్తున్నారు నిపుణులు. గృహ రుణం ఈఎంఐని వెయ్యి రూపాయలు అదనంగా పెంచి, ప్రతి నెలా రూ.65,600 చెల్లిస్తే రుణ కాలపరిమితి దాదాపు 9 నెలలు తగ్గిపోతుందని అంటున్నారు. అంటే 240 నెలలు కాకుండా కేవలం 231 నెలల్లోనే లోన్ పూర్తిగా తీరిపోతుందని అంటున్నారు. ఈ కొత్త ఈఎంఐ ద్వారా మీరు చెల్లించే మొత్తం రూ.కోటి 51 లక్షలు అవుతుంది. అంటే వడ్డీ రూ.76 లక్షలకు చేరుకుంటుంది. మామూలు దానితో పోలిస్తే ఇలా కేవలం రూ.1,000 అదనంగా చెల్లించడం వల్ల, మొత్తం రుణ కాల వ్యవధిలో దాదాపు రూ.మూడున్నర లక్షల వడ్డీ ఆదా అవుతుందని అంటున్నారు.ఈఎంఐ మొత్తాన్ని పెంచడం లేదా ముందస్తు చెల్లింపుల వల్ల కలిగే ప్రధాన ప్రయోజనం వడ్డీ భారాన్ని తగ్గించుకోవడమే అంటున్నారు నిపుణులు. అంటే గృహ రుణ చెల్లింపుల ప్రారంభ దశలోనే ఈఎంఐలో వడ్డీ భాగం అత్యధికంగా ఉంటుంది. కాబట్టి, వీలైనంత త్వరగా అంటే, రుణం తీసుకున్న తక్కువ సమయంలోనే ముందస్తు చెల్లింపులు లేదా ఈఎంఐ మొత్తాన్ని పెంచడం ప్రారంభించాలని.. అప్పుడే వడ్డీ ఆదా అవుతుందంటున్నారు. ఒకవేళ ఈఎంఐ చెల్లించడం స్టార్ట్ చేసినా కొన్ని నెలల తర్వాత లేదా చివరి దశలో ఈ ముందస్తు చెల్లింపులు చేస్తే, వడ్డీ ఆదా పరంగా తక్కువ ప్రయోజనం ఉంటుందని వివరిస్తున్నారు. కాబట్టి, ఆర్థిక పరిస్థితి ప్రకారం ఈఎంఐకి ప్రతి నెలా రూ.1,000 అదనంగా కలిపి చెల్లించడం ప్రారంభిస్తే భవిష్యత్తులో రూ.లక్షల వడ్డీ భారం తగ్గించుకోవచ్చంటున్నారు. అయితే ఇక్కడ కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే కాకుండా మీ పరిస్థితికి తగినట్లుగా ఎంతో కొంత మొత్తాన్ని పెంచుకోవచ్చని సూచిస్తున్నారు. ఇలా ఈఎంఐ మొత్తాన్ని పెంచాలనుకుంటే బ్యాంకులను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

# కొత్తగా జాబ్‌లో చేరారా మీ ఆర్థిక ప్రణాళికలో ఈ పొరపాట్లు చేయకండి!



చదువు పూర్తైన తర్వాత ప్రతి ఒక్కరూ ఏదో ఒక ఉద్యోగంలో చేరి డబ్బు సంపాదించడం స్టార్ట్ చేస్తుంటారు. అయితే, సొంతంగా సంపాదించడం ప్రారంభించినప్పటి నుంచి ఎన్నో అనుకుంటారు. ఇంట్లో డబ్బులివ్వాలి, ఇష్టమైనవి కొనుక్కోవాలి అంటూ రకరకాల ప్రణాళికలు రచించుకుంటారు. ఇదే క్రమంలో ఉద్యోగంలో చేరిన యువ మదుపరులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆర్థిక ప్రణాళికలు రచించుకుంటారు. కానీ, తమకు తెలియకుండానే చేసే కొన్ని పొరపాట్లు దీర్ఘకాలిక ఆర్థిక ప్రగతికి అడ్డుకట్టగా మారుతాయి. అలా జరగకుండా ఉండాలంటే కొత్తగా ఉద్యోగంలో చేరినప్పటి నుంచే ఆర్థిక పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు నిపుణులు. అప్పుడే యువత తమ దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను ఈజీగా చేరుకోవడానికి అవకాశం ఉంటుందంటున్నారు. మరి, అవేంటో ఇప్పుడు చూద్దాం.ముప్పై సంవత్సరాల వయసులో చాలామంది ఎదుర్కొనే ఆర్థిక చిక్కులకు కేవలం మార్కెట్ పతనం లేదా కెరియర్‌లో నిలదొక్కుకోలేకపోవడమే కారణం కాదు అంటున్నారు నిపుణులు. మీరు డైలీ చేసే చిన్న చిన్న అనవసర ఖర్చులు, వ్యక్తిగత ఆర్థిక నిర్వహణలో ఉండే లోపాలు కూడా ఇందుకు దారి తీస్తున్నాయంటున్నారు. ఉద్యోగంలో చేరిన కొత్తలో చేసుకున్న అలవాట్లకు అయ్యే ఖర్చు, దీర్ఘకాలిక చక్రవడ్డీ వల్ల కలిగే బెనిఫిట్స్‌కు మధ్య ఉన్న వాస్తవ అంతరాన్ని చాలా మంది సరిగ్గా అంచనా వేయలేకపోతారు.ముఖ్యంగా సంపాదన పెరిగినప్పుడు అందుకు తగ్గట్లుగా ఖరీదైన విలాసాలకు డబ్బు ఖర్చు చేస్తుంటారు చాలా మంది. దాంతో పెట్టుబడి పెట్టగలిగే మిగులు మొత్తం నేరుగా తగ్గిపోతుంది. ఈ ఖర్చులు తాత్కాలికంగా మానసిక ఆనందాన్ని ఇచ్చినా, దీనివల్ల మంత్లీ మంత్లీ తప్పనిసరిగా పే చేయాల్సిన ఖర్చులు బాగా పెరిగిపోయి ఫ్యామిలీ ఆర్థిక స్థితి గందరగోళంలో పడుతుందని చెబుతున్నారు నిపుణులు.సమాజంలో ఒక హోదా కోసం తరచూగా చేసే చిన్న చిన్న అప్‌గ్రేడ్‌లు, క్రమం తప్పకుండా నెలవారీ ఖర్చులుగా మారిపోయినప్పుడు.. ఫ్యూచర్‌లో వచ్చే మంచి మార్కెట్ అవకాశాలను అందిపుచ్చుకునే సామర్థ్యం తగ్గిపోయే ఛాన్స్ ఉంటుందంటున్నారు. కాబట్టి, నిజమైన సంపద సృష్టి జరగాలంటే, పెరుగుతున్న ఆదాయానికి, మన ఖర్చుల సరళికి మధ్య స్పష్టమైన విభజన ఉండాలని సూచిస్తున్నారు. కానీ, చాలామంది జాబ్ వచ్చిన కొత్తలో ఈ ప్రాథమిక ఆర్థిక క్రమశిక్షణను విస్మరిస్తుంటారని గుర్తు చేస్తున్నారు.సంపద సృష్టిని, పెట్టుబడులను ఫ్యూచర్ కోసం వాయిదా వేయడం అనేది, మనం సాధించాల్సిన ఆర్థిక స్వేచ్ఛపై పడే శాశ్వత పన్నులాంటిదని చెబుతున్నారు నిపుణులు. చక్రవడ్డీ కాలంతోపాటు అపారంగా పెరుగుతుందని గమనించాలి. అందుకే, 20 ఏళ్ల వయసులో మీరు పెట్టే చిన్న ఇన్వెస్ట్‌మెంట్, పది సంవత్సరాల తర్వాత పెద్ద మొత్తాల కంటే మంచి రాబడినిస్తుందని చెబుతున్నారు.మార్కెట్లో ఒడుదొడుకులు కామన్. అయినప్పటికీ, యువ మదుపరులకు ఎదురయ్యే ప్రధాన ప్రమాదం పెట్టుబడికి తగిన టైమ్‌ను కోల్పోవడం. మార్కెట్ బాగా పనిచేసే వరకూ లేదా వ్యక్తిగతంగా ఆర్థిక స్థిరత్వం వచ్చేదాకా వెయిట్ చేద్దామనుకునే వారు, సంపదను కూడబెట్టే ముఖ్యమైన స్టేజ్‌ను కోల్పోతారు.వాటిని ఎంచుకోవడం వల్ల ఆశించిన ఫలితం నెరవేరకపోవచ్చు. ఎప్పుడూ సరైన ఆర్థిక ప్రణాళికలో తగిన విలువ ఉన్న టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ ఉండేలా చూసుకోవాలి. మిగిలిన మొత్తాన్ని తక్కువ ఖర్చుతో ఉండే, పారదర్శకమైన స్కీమ్స్‌లో సేవ్ చేయడం మంచిదంటున్నారు.మార్కెట్ గరిష్ఠ స్థాయిలో ఉన్నప్పుడు అధిక నష్టభయం ఉన్న స్కీమ్స్‌లో పెట్టుబడి పెట్టి, తగ్గగానే నష్టపోయాం అని ఆలోచిస్తే, ఇన్వెస్ట్‌మెంట్స్‌పై కనీస అవగాహన లేదని అర్థమవుతుంది. అందుకే, బలమైన ఆర్థిక పునాది కోసం, స్వల్పకాలిక హెచ్చుతగ్గులకు అతీతంగా ఉండేలా పెట్టుబడుల కేటాయింపు ఉండేలా ఫైనాన్షియల్ ప్లాన్‌ను రచించుకోవాలని చెబుతున్నారు నిపుణులు.ఎప్పుడు ఇన్వెస్ట్ చేయాలి, ఎప్పుడు ఉపసంహరించుకోవాలనే దానిపై ఒక నిర్దిష్టమైన ప్లాన్ లేకపోతే, పెట్టుబడిదారులు మార్కెట్ హెచ్చుతగ్గుల వల్ల మానసిక ఒత్తిడి ఎదుర్కోవాల్సి వస్తుందంటున్నారు. దీనివల్ల ముఖ్యమైన సమయాల్లో దీర్ఘకాలిక వ్యూహాలను వదిలిపెట్టాల్సిన పరిస్థితి ఏర్పడవచ్చు. అందుకే, కచ్చితమైన ప్రణాళికలను అమలు చేస్తేనే భవిష్యత్తులో ఆర్థిక స్వేచ్ఛను సాధించడానికి వీలుంటుందని నిపుణులు సూచిస్తున్నారు.

# క్రెడిట్ కార్డుతో "క్యాష్" విత్‌డ్రా!

### ఏ బ్యాంక్ ఎంత ఛార్జ్ చేస్తుందో పూర్తి సమాచారం కావాలా

### క్రెడిట్ కార్డు నుంచి అమౌంట్ విత్‌డ్రా

### బ్యాంకులు విధించే ఈ ఛార్జీల గురించి తెలుసుకోవాల్సిందే!



ప్రస్తుతం క్రెడిట్ కార్డుల వినియోగం విపరీతంగా పెరిగిపోయింది. బ్యాంకులు కూడా సులువుగానే కార్డులను జారీ చేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఒక్కొక్కరు రెండు, మూడు అంటూ మల్టిపుల్ బ్యాంకుల క్రెడిట్ కార్డులు యూజ్ చేస్తున్నారు. అయితే, వీటిని తెలివిగా వాడినప్పుడే మంచి బెనిఫిట్స్ లభిస్తాయి. అదే సరైన విధానంలో వాడకపోతే అప్పుల ఊబిలోకి లాగేస్తాయి. అంతలా ఛార్జీలు, వడ్డీ రేట్లు, ఇతర ఫీజులు వసూలు చేస్తుంటాయి క్రెడిట్ కార్డు జారీ సంస్థలు. అయితే, చాలా మంది ఆర్థిక అవసరాల నిమిత్తం క్రెడిట్ కార్డులతో క్యాష్ విత్ డ్రా చేస్తుంటారు. అలా విత్‌డ్రా చేసినప్పుడు ఎక్స్‌ట్రా ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుందంటున్నారు ఆర్థిక నిపుణులు. మరి, ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ క్యాష్ విత్ డ్రావల్‌పై ఈ ఛార్జీలు ఏం బ్యాంక్ కార్డ్‌లో ఎంత ఉన్నాయో ఈ స్టోరీలో తెలుసుకుందాం.క్రెడిట్ కార్డుతో వస్తువుల కొనుగోలు, ఆన్‌లైన్ సేవల చెల్లింపులే కాకుండా ఏటీఎంలో డబ్బులు కూడా విత్‌డ్రా చేసుకోవచ్చు. ఏటీఎం లేదా బ్యాంకు ద్వారా మీ దగ్గర ఉన్న క్రెడిట్ కార్డ్ పరిమితి మేరకు క్యాష్ విత్‌డ్రా చేసుకోవడానికి కార్డుదారుడికి అనుమతి ఉంటుందని చెబుతున్నారు నిపుణులు. ఇది సాధారణంగా కార్డు మొత్తం పరిమితిలో 20 శాతం వరకు ఉంటుందంటున్నారు.ఉదాహరణకు, మీ వద్ద రూ.1 లక్ష క్రెడిట్ పరిమితి ఉన్న ఒక క్రెడిట్ కార్డ్ ఉన్నట్లయితే మీరు ఆ కార్డు ద్వారా రూ. 20,000 వరకు క్యాష్ విత్‌డ్రా చేసుకోవడానికి అర్హులు. క్రెడిట్ కార్డ్‌లోని మిగిలిన మొత్తాన్ని ఇతర లావాదేవీల కోసం యూజ్ చేసుకోవచ్చంటున్నారు. అయితే, కార్డును ఉపయోగించి ఏటీఎం నుంచి డబ్బులు విత్‌డ్రా చేస్తున్నప్పుడు నగదు అడ్వాన్స్ ఫీజు, విత్‌డ్రా చేసిన మొత్తంపై వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని సూచిస్తున్నారు. అయితే, ఈ ఛార్జీలు అనేవి అన్ని క్రెడిట్ కార్డులకు సమానంగా ఉండవంటున్నారు. ఒక్కో బ్యాంకులో ఒక్కో విధంగా ఉంటాయని చెబుతున్నారు. క్రెడిట్ కార్డు సంస్థలు విధించే ఈ వడ్డీని రోజువారీగా చక్రవడ్డీ పద్ధతిలో లెక్కిస్తారు. వడ్డీ చెల్లించడం ఎంత లేట్ అయితే వడ్డీ భారం అంత పెరుగుతుందని గుర్తుంచుకోవాలి. సాధారణ షాపింగ్‌లా వీటికి ఎలాంటి క్రెడిట్ ఫ్రీ పీరియడ్ ఉండదు. మనీ విత్‌డ్రా చేసిన రోజు నుంచే వడ్డీ స్టార్ట్ అవుతుందంటున్నారు నిపుణులు. ఒకవేళ మీరు అత్యవసర పరిస్థితిలో క్రెడిట్ కార్డు ద్వారా మనీ విత్‌డ్రా చేస్తే, వీలైనంత త్వరగా ఈ మట్టొత్తాన్ని తిరిగి చెల్లించడం బెటర్ అని సూచిస్తున్నారు.

# అత్యాధునిక ఏఐ మోడళ్లకు యాక్సెస్ బంద్

### ఆంత్రోపిక్ సంచలన నిర్ణయం! ,అమెరికా ఆదేశాలతో సేవలు నిలిపివేత

### ఫేబుల్ 5, మిథోస్ 5 యాక్సెస్ బంద్ , జాతీయ భద్రత కారణమంటున్న అమెరికా

### నిర్ణయాన్ని వ్యతిరేకించిన ఆంత్రోపిక్




అమెరికా ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ఏఐ రంగంలో సంచలనంగా మారింది. ప్రముఖ కృత్రిమ మేధస్సు సంస్థ ఆంత్రోపిక్ తన అత్యాధునిక ఏఐ మోడళ్లైన క్లాడ్ ఫేబుల్ 5, మిథోస్ 5 సేవలను ప్రపంచవ్యాప్తంగా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. అమెరికా ప్రభుత్వం జారీ చేసిన ఎగుమతి నియంత్రణ ఆదేశాల నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది.విదేశీ పౌరులకు ఫేబుల్ 5, మిథోస్ 5 మోడళ్ల యాక్సెస్‌ను నిలిపివేయాలని అమెరికా ప్రభుత్వం ఆదేశించినట్లు ఆంత్రోపిక్ తెలిపింది. అయితే ఈ నిర్ణయానికి సంబంధించి పూర్తి వివరాలు తమకు ఇవ్వలేదని పేర్కొంది. జాతీయ భద్రతకు ముప్పు కలిగించే అవకాశం ఉందనే అనుమానంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కంపెనీ వెల్లడించింది.ప్రత్యేకంగా ఫేబుల్ 5 మోడల్‌లో భద్రతా వ్యవస్థలను సైతం బ్రేక్ చేసే సామర్థ్యం ఉందని అమెరికా అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. దీన్ని ఉపయోగించి సాఫ్ట్‌వేర్ లోపాలను గుర్తించడం లేదా సైబర్ దాడులకు సహకరించే ప్రమాదం ఉందని ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ ఆరోపణలను కంపెనీ అంగీకరించడం లేదు. పరిమిత స్థాయిలో ఉన్న ఓ లోపాన్ని కారణంగా చూపి ప్రపంచవ్యాప్తంగా సేవలను నిలిపివేయడం సరైన చర్య కాదని కంపెనీ అభిప్రాయపడింది. ఇదే విధానాన్ని మొత్తం ఏఐ పరిశ్రమపై అమలు చేస్తే కొత్త మోడళ్ల అభివృద్ధి, విడుదల తీవ్రంగా దెబ్బతింటాయని హెచ్చరించింది.ఇటీవలే ఆంత్రోపిక్ తన కొత్త తరం ఏఐ మోడల్‌గా ఫేబుల్ 5ను విడుదల చేసింది. దీనికి మిథోస్ క్లాస్ సామర్థ్యాలు ఉన్నాయని కంపెనీ ప్రకటించింది. సైబర్ సెక్యూరిటీ వంటి సున్నిత రంగాల్లో దుర్వినియోగం జరగకుండా ఇప్పటికే పలు భద్రతా పరిమితులు కూడా అమలు చేసింది.అయితే ఆంత్రోపిక్, అమెరికా ప్రభుత్వం మధ్య గత కొంతకాలంగా విభేదాలు కొనసాగుతున్నాయి. ఆ దేశ సైన్యం కోసం దేశీయ నిఘా వ్యవస్థలు, పూర్తిస్థాయి ఆటోమేటెడ్ ఆయుధాల అభివృద్ధిలో తమ ఏఐ మోడళ్లను వినియోగించేందుకు కంపెనీ నిరాకరించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రస్తుతం ఈ అంశంపై ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నాయని, వీలైనంత త్వరగా సేవలను పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నామని ఆంత్రోపిక్ వెల్లడించింది.

# అదరగొట్టిన స్పేస్‌ఎక్స్ ఐపీవో తొలిరోజే పెట్టుబడిదారులకు భారీ లాభాలు

ఎలాన్ మస్క్ నేతృత్వంలోని ఏరోస్పేస్ సంస్థ స్పేస్‌ఎక్స్ అమెరికా స్టాక్ మార్కెట్‌లో సంచలనం సృష్టించింది. తొలి పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో) ద్వారా స్టాక్ మార్కెట్లో అడుగుపెట్టిన ఈ సంస్థ, మొదటి రోజే పెట్టుబడిదారులకు భారీ లాభాలను అందించింది. ఈ ఐపీవో విజయంతో ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా చరిత్ర సృష్టించారు.ఐపీవోలో 135 డాలర్ల ధరతో ప్రారంభమైన స్పేస్‌ఎక్స్ షేరు, ట్రేడింగ్ ముగిసే సమయానికి 19 శాతం లాభంతో 160.95 డాలర్ల వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ ఏకంగా 2.2 ట్రిలియన్ డాలర్లకు చేరింది. ఫలితంగా, స్పేస్‌ఎక్స్ ప్రపంచంలోనే ఆరవ అత్యంత విలువైన పబ్లిక్ కంపెనీగా అవతరించింది. చరిత్రలోనే అతిపెద్ద ఐపీవోలలో ఒకటిగా నిలిచిన ఈ ఆఫరింగ్ ద్వారా కంపెనీ సుమారు 75 బిలియన్ డాలర్ల నిధులను సమీకరించింది.ఈ ఐపీవోకు సంస్థాగత, రిటైల్ పెట్టుబడిదారుల నుంచి భారీ డిమాండ్ లభించింది. సుమారు 350 బిలియన్ డాలర్ల విలువైన ఆర్డర్లు రాగా, అందులో మూడింట ఒక వంతు మందికి షేర్లు దక్కలేదని సమాచారం. కేవలం రిటైల్ ఇన్వెస్టర్ల నుంచే 100 బిలియన్ డాలర్లకు పైగా డిమాండ్ రావడం విశేషం. 2026 ప్రారంభంలో మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కంపెనీ 'ఎక్స్‌ఏఐ'ని స్పేస్‌ఎక్స్ కొనుగోలు చేయడం, ఏఐ ఆధారిత వ్యాపార నమూనాలపై మార్కెట్లో ఉన్న ఉత్సాహం ఈ ఐపీవో విజయంలో కీలక పాత్ర పోషించాయని విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే, కంపెనీ వాస్తవ ఆర్థిక పనితీరుకు, అధిక వాల్యుయేషన్‌కు మధ్య వ్యత్యాసం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. 2026 మొదటి త్రైమాసికంలో స్పేస్‌ఎక్స్ 4.28 బిలియన్ డాలర్ల నికర నష్టాన్ని ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. గతంలో 2025లో డిజైన్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఫిగ్మా ఐపీవో తొలిరోజు 250 శాతం పెరిగినా, ఆ తర్వాత లాభాలను కోల్పోయి ప్రస్తుతం ఐపీవో ధర కంటే 45 శాతం తక్కువకు ట్రేడ్ అవుతున్న ఉదంతాన్ని వారు ఉదహరిస్తున్నారు.ఇదిలా ఉంటే.. ఎలాన్ మస్క్ ట్రిలియనీర్ హోదాకు చేరుకోవడం అమెరికా రాజకీయాల్లో చర్చకు దారితీసింది. మసాచుసెట్స్ సెనేటర్ ఎలిజబెత్ వారెన్, కాలిఫోర్నియా ప్రతినిధి రో ఖన్నా వంటి డెమోక్రటిక్ చట్టసభ సభ్యులు దేశంలోని అత్యంత సంపన్నులపై సంపద పన్ను (వెల్త్ ట్యాక్స్) విధించాలనే డిమాండ్‌ను మరోసారి బలంగా వినిపిస్తున్నారు.



# పోరాటాల భోగి

చార్మింగ్ హీరో శర్వానంద్ నటిస్తున్న పానిండియా పిరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి'. సంపత్‌నంది దర్శకత్వంలో కె.కె.రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభించిందని మేకర్స్ చెబుతున్నారు. ప్రస్తుతం కళాదర్శకుడు కిరణ్‌కుమార్ మన్నె ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ని చిత్రీకరిస్తున్నారు. స్టంట్ కొరియోగ్రాఫర్ దిలీప్ సుబ్బరాయన్ నేతృత్వంలో తెరకెక్కిస్తున్న ఈ పోరాట సన్నివేశాలు ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని అందిస్తాయని, శర్వానంద్ తన రిస్కీ స్టంట్లతో సరికొత్త కోణాన్ని తెరపై ఆవిష్కరించనున్నారని మేకర్స్ చెబుతున్నారు. 20రోజుల పాటు జరిగే ఈ షెడ్యూల్‌లో సినిమాకు చెందిన కీలక భాగం పూర్తి కానున్నది. 1960ల నేపథ్యంలో తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని ఓ ఫిక్షనల్ విలేజ్‌లో జరిగే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రూపొందుతున్నదని, శర్వా కెరీర్‌లోనే చెప్పుకోదగ్గ సినిమాగా ఇది నిలుస్తుందని మేకర్స్ నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: కిశోర్‌కుమార్ ఆరోకియా, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

# సత్యదేవ్ సాహసం.. రావు బహదూర్ టీజర్ రిలీజ్



సత్యదేవ్ హీరోగా వస్తోన్న లేటేస్ట్ మూవీ రావు బహదూర్. ఈ చిత్రాన్ని దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు. గతంలో ఆయన డైరెక్ట్ చేసిన 'కేరాఫ్ కంచరపాలెం, ఉమామహేశ్వర ఉగ్రరూపస్య' చిత్రాలు టాలీవుడ్‌లో మంచి విజయాన్ని అందుకున్నాయి. మహేశ్‌బాబు, నమ్రాతా శిరోద్కర్ సొంత నిర్మాణ సంస్థ జీఎంబీ ఎంటైర్టైన్మెంట్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కాన్సెప్ట్‌తో ఈ మూవీ రానుంది. తాజాగా ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో సత్యదేవ్ రోల్ చూస్తుంటే విభిన్నంగా ఉండనుందని తెలుస్తోంది. డిఫరెంట్ లుక్స్‌లో సత్యదేవ్ అదరగొట్టేశారని అర్థమవుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో సత్యదేవ్ పాత్ర సరికొత్తగా ఉండనుందని టీజర్‌తోనే స్పష్టమవుతోంది. ఈ చిత్రంలో వికాస్ ముప్పాల, దీపా థామస్, బాల పరాసర్, ఆనంద్ భారతి, ప్రణయ్ వాక, కునాల్ కౌశిక్, మాస్టర్ కిరణ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ జూలై 3న థియేటర్లలో సందడి చేయనుంది.

## నాగ్ 'సోగ్గాడే' సీక్వెల్ వాయిదా?.. ట్రాక్‌లోకి కింగ్ 100వ చిత్రం



కింగ్ అక్కినేని నాగార్జున ప్రతిష్టాత్మక 100వ చిత్రాన్ని 2027 సంక్రాంతి బరిలో దించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించిన 'సోగ్గాడే చిన్ని నాయన' సీక్వెల్ ప్రస్తుతానికి పక్కకు వెళ్లినట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి సమాచారం. రా కార్తీక్ దర్శకత్వంలో క్రైమ్ అండ్ మనీ హీస్ట్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న నాగ్ 100వ సినిమా షూటింగ్ ఇప్పటికే సగానికి పైగా పూర్తయింది. ఈ ఏడాది ఆగస్టు నుంచి డిసెంబర్ వరకు 'జైలర్ 2', 'విశ్వంభర', 'స్వయంభు' వంటి భారీ పాన్-ఇండియా చిత్రాలు విడుదలకు క్యూ కట్టడంతో, వాటితో పోటీ పడకుండా నేరుగా సంక్రాంతి సీజన్‌లో రావడమే మంచిదని నాగార్జున భావిస్తున్నట్లు సమాచారం. ఈ సినిమాలో చాలా కాలం తర్వాత ఈ చిత్రంలో నాగార్జున సరసన టబు నటిస్తుండగా, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యంగ్ డైరెక్టర్ అయినప్పటికీ రా కార్తీక్ ఈ పీరియాడిక్ కథను, నాగార్జున విభిన్న షేడ్స్ లుక్‌ను అద్భుతంగా తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో నాగ్ లుక్ కోసం 'డీ-ఏజింగ్' టెక్నాలజీని కూడా వాడుతున్నారట. దసరా కానుకగా ఈ సినిమా ఫస్ట్ టీజర్ వచ్చే అవకాశం ఉంది.

# వెంకీమామ-అనిల్ రావిపూడి కాంబో.. బీచ్‌లో క్రేజీ అప్‌డేట్



ప్రతి సంక్రాంతికి హిట్ కొడుతున్న టాలీవుడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి. ఈ ఏడాది కూడా మనశంకరవరప్రసాద్‌గారు మూవీతో సూపర్ హిట్ అందుకున్నారు. చిరంజీవి- వెంకీతో కలిసి ఫుల్ ఎంటర్‌టైన్ చేశారు. వీరిద్దరి కాంబోలో బాగానే వర్కవుట్ అయింది. ఇద్దరు స్టార్స్‌ను తీసుకుని కామెడీ ఎంటర్‌టైనర్ తెరకెక్కించడం ఒక్క అనిల్ రావిపూడికే సాధ్యమని టాలీవుడ్ సినీ ప్రియులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి కూడా మరోసారి టాలీవుడ్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. సంక్రాంతికి వస్తున్నాం అంటూ వెంకీమామతో బ్లాక్‌బస్టర్ కొట్టిన అనిల్.. మరోసారి ఎంటర్‌టైన్ చేసేందుకు వచ్చేస్తున్నారు. వెంకీతో పాటు కల్యాణ్ రామ్ కూడా ఈ సినిమాలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ స్క్రిప్ట్ దాదాపు రెడీ అయిపోయింది. త్వరలోనే ఈ మూవీ సెట్స్ పైకి వెళ్లనుంది. ఈ నేపథ్యంలోనే అనిల్ రావిపూడి క్రేజీ అప్‌డేట్ ఇచ్చారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్‌కుమార్‌ను మ్యూజిక్ డైరెక్టర్‌గా ఎంచుకున్నారు. ఈ విషయాన్ని రోటీన్‌గా కాకుండా చాలా క్రేజీగా అనౌన్స్ చేశారు. వివాహ భోజనంబు చిత్రంలోని సుత్తి వీరభద్రరావు, బ్రహ్మానందం మధ్య బీచ్‌లో జరిగే ఓ సన్నివేశాన్ని రీక్రియేట్ చేశారు. ఈ వీడియో చాలా ఫన్నీగా ఆడియన్స్‌ను అలరిస్తోంది. ఆ సినిమాలో లాగే బీచ్‌లో జీవీ ప్రకాశ్‌ను ఇసుకలో పూడ్చి మరి మ్యూజిక్ కంపోజ్ చేయించారు. ఆ తర్వాత పాటల రచయితగా అనంత శ్రీరామ్ పని చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మూవీ ఇంకా సెట్స్‌పైకి వెళ్లకముందే అప్‌డేట్స్‌తో అనిల్ రావిపూడి సరికొత్తగా దూసుకెళ్తున్నారు. దీంతో వెంకీ మామ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.



# ప్రియదర్శి హీరోగా సుకుమార్, బన్నీవాస్ సినిమా

టాలీవుడ్‌లో ఇంట్రెస్టింగ్ కాంబో రెడీ అవుతున్నది. పానిండియా దర్శకుడు సుకుమార్, ప్రముఖ యువ నిర్మాత బన్నీ వాస్ కలిసి ప్రియదర్శి హీరోగా ఓ చిత్రాన్ని నిర్మించబోతున్నారు. బన్నీ వాస్ వర్క్స్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరు? ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణులు ఎవరు? అనే విషయాలు త్వరలో మేకర్స్ వెల్లడించనున్నారు. క్రేజీ కాంబినేషన్‌లో రానున్న ఈ కొత్త సినిమా.. సినీ వర్గాల్లో ప్రస్తుతం చర్చనీయాంశమైంది.

# గ్రామీణ కథతో డైరెక్షన్

హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మెగాఫోన్ పట్టారు. ఆయన హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న కొత్త సినిమా చిత్రీకరణ శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. దేవిక భట్ హీరోయిన్‌గా నటించనున్న ఈ చిత్రంలో శరత్‌కుమార్, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తుండగా సురేష్ ఎర్ర సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఫ్రీ లుక్ తరహాలో శుక్రవారం ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. 'ఏక్ దమ్ బిందాస్ పకానే వాలే' అన్నది ఈ సినిమా ట్యాగ్‌లైన్. "దర్శకుడిగా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్ కథను సిద్ధం చేశారు కిరణ్ అబ్బవరం. ఈ చిత్రానికి కిరణ్ కథారచయితగా, హీరోగా, స్క్రీన్ ప్లే రైటర్‌గా, దర్శకుడిగా చేస్తున్నారు. యూత్‌ను, కుటుంబ ప్రేక్షకులను మెప్పించే ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుంది" అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కెమెరా: విశ్వాస్ డేనియల్.



PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar, Tadipatri - 515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,Anantapur District,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com